www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక : 20 ఆదివారం 18 - 05 - 2025 ఎడిటర్ : పి. జయరాం పేజీలు : 8 వెల : 4

భూ భారతి చట్టం ప్రారంభోత్సవ




## ముంబైలో బాంబు బెదిరింపుల కలకలం

- ఎయిర్‌పోర్ట్, తాజ్ హోటల్‌లో పేలుళ్లంటూ హెచ్చరిక
- వెంటనే అప్రమత్తమైన పోలీసులు, విస్తృత తనిఖీలు




తొలిఅడుగు, ముంబై నగరంలో నేడు తీవ్ర కలకలం రేగింది. ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం, ప్రఖ్యాత తాజ్ మహల్ ప్యాలెస్ హోటల్ కు బాంబు బెదిరింపులు వచ్చాయి. ఈ రెండు ప్రాంతాల్లో బాంబులు పెట్టినట్లు గుర్తుతెలియని వ్యక్తి నుంచి పోలీసులకు ఒక ఈ-మెయిల్ వచ్చింది. విమానాశ్రయం, తాజ్ హోటల్‌లో శక్తివంతమైన పేలుళ్లు జరుపుతామని 2లో..



## భారత్ సుంకాలపై మరోసారి డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు

తొలిఅడుగు, న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌తో వాణి జ్య సుంకాలను మరోసారి ప్రస్తావించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే పలు రకాల వస్తువులపై భారత్ జీరో టారిఫ్‌ను ప్రతిపాదించిందని ఆయన పునరుద్ఘాటించారు. భారత్, అమెరికాల మధ్య వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్న తరుణంలో ఈ వ్యాఖ్యలు 2లో..

## కేదార్‌నాథ్‌లో కూలిన హెలికాప్టర్..!



తొలిఅడుగు, కేదార్‌నాథ్ : ఉత్తరాఖండ్‌లోని కేదార్‌నాథ్‌లో శనివా రం ఎయిమ్స్ రిషికేశ్ హెలి అంబులెన్స్ సర్వీస్‌కు చెందిన హెలికాప్టర్ క్రాస్ ల్యాండ్ అయింది. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనప్పటికీ.. హెలికాప్టర్ వెనుక భాగం కూలిపోయింది. విమానంలో ఉన్న ముగ్గురు వ్యక్తులు - పైలట్ (కెప్టెన్), ఒక వైద్యుడు, వైద్య సహాయకుడు సురక్షితంగా బయట పడ్డారు. ఎత్తైన ప్రాంతానికి విమానంలో వెళుతుండగా ఈ సంఘటన జరిగింది. అక్కడ హెలికాప్టర్ వైద్య అత్యవసర సేవలో పాల్గొం టున్నట్లు సమా చారం. హెలికాప్టర్ వెనుక 2లో..

# కాళేశ్వర క్షేత్రం.. భక్తజన సందోహం

- సరస్వతీ పుష్కరాలకు పోటెత్తుతున్న భక్తులు...
- మూడో రోజు లక్ష మందికిపైగా భక్తుల రాక
- డిప్యూటీ సీఎం భట్టి, తుమ్మల పుణ్యస్నానాలు
- అర్ధరాత్రి వర్షంతో ఏర్పాట్లు అతలాకుతలం



తొలిఅడుగు, భూపాలపల్లి : సరస్వతీ పుష్కర పుణ్యక్షేత్రమైన కాళేశ్వర క్షేత్రం భక్తజన సందోహంతో కిక్కిరిసిపోయింది. పుష్కరాల మూడోరోజైన శనివారం లక్ష మందికి పైగా భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి రహదారులు బురదమయంగా మారినా, ఏడు కి.మీ. మేర ట్రాఫిక్ స్తంభించినా.. భక్తులు కాలినడకన పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. పుణ్యస్నానాలు ఆచరించి, సరస్వతీ మాతను, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. వారాంతపు సెలవులు కావడంతో విద్యార్థులు మహిళలు, ఉద్యోగులు భారీగా తరలివచ్చారు. ట్రాఫిక్ స్తంభించినప్పటికీ భక్తులు లెక్కచేయకుండా కాళేశ్వరానికి తరలిరావడం గమనార్హం. ముఖ్యంగా హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ నుంచిభక్తులు పెద్దసంఖ్యలో తరలిరాగా, పొరుగున ఉన్న ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీసగఢ్ రాష్ట్రాల నుంచీ భారీ సంఖ్యలో వచ్చారు. భక్తుల సంఖ్య ఒక్కసారిగా పెరగడంతో అధికారులు రద్దీని నియంత్రించలేని పరిస్థితిని ఎదుర్కొన్నారు. అధికారులు.. వీఐపీల దర్శనాలకు ప్రాధాన్యమిచ్చి సామాన్యులను విస్మరించడంతో భక్తులు అసహనం వ్యక్తం చేశారు.

**- పుణ్యస్నానాలు ఆచరించిన మంత్రులు**

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఖమ్మం ఎంపీ రఘురామిరెడ్డి, ఎమ్మెల్యేలు గండ్ర సత్యనారాయణరావు, ఠాకూర్ మక్కాన్‌సింగ్ తదితరులు శనివారం పుష్కర స్నానం చేసి కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అంతకు ముందు డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, ఆయన సోదరుడు ప్రసాద్.. వారి పితృదేవతలకు పిండ ప్రదానం చేసి గోదావరిలో తర్పణం వదిలారు. అలాగే ముక్తీశ్వరా లయంలో భట్టి కుటుంబ సభ్యులు కాలసర్పదోష నివారణ పూజలు జరిపించుకున్నారు. కాళేశ్వరాలయంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో పాడిపంటలతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా ప్రపంచంతో పోటీపడే స్థాయికి రాష్ట్రం ఎదగాలని అమ్మవారిని కోరు కున్నట్లు తెలిపారు. మంత్రి 2లో..

## బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా



- పాకిస్థాన్‌పై దౌత్యపరమైన ఒత్తిడి పెంచేందుకు భారత్ చర్యలు
- విదేశాలకు వెళ్లనున్న అఖిలపక్ష ఎంపీల బృందాలు
- పాక్ ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయంగా బహిర్గతం చేయడమే లక్ష్యం

తొలిఅడుగు, హైదరాబాద్ : పాకిస్థాన్‌పై దౌత్యపరమైన యుద్ధాన్ని కొనసాగించేందుకు భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాకిస్థాన్‌పై మరింత ఒత్తిడి పెంచే లక్ష్యంతో, అఖిలపక్ష ఎంపీల బృందాలను విదేశాలకు పంపాలని నిశ్చయి ంచింది. ఈ బృందాలు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాద చర్యలను అంతర్జాతీయ వేదికలపై ప్రస్తావించి, ఆ దేశ నిజస్వరూపాన్ని బహిర్గతం చేయనున్నాయి. ఈ మేరకు 2లో..




## వారిని ఇబ్బందులు పెట్టొద్దు

తొలిఅడుగు, హైదరాబాద్ : ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనులు చాలా ఇబ్బందులు పడుతున్నారని మంత్రి సీతక్క అన్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించే దిశగా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఇవాళ(శనివారం) తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ములుగు 2లో..

## ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

### సీఎం రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్యేల లేఖ!




భారత రాష్ట్ర సమితి
BHARAT RASHTRA SAMITHI
Office : Telangana Bhavan, Road No : 10, Banjara Hills, Hyderabad 500 034.

తేదీ: 17 మే 2025

హైదరాబాద్ నగర ప్రజలపైన తీవ్ర భారం మోపేలా హైదరాబాద్ మెట్రో రైల్ టికెట్ ధరల పెంపును తక్షణం వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్- రాష్ట్ర ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ

అనుముల రేవంత్ రెడ్డి గారు
ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్రం

విషయం: హైదరాబాద్ నగర ప్రజలపైన తీవ్ర భారం వేసేలా పెంచిన హైదరాబాద్ మెట్రో రైల్ టికెట్ ధరల పెంపును తక్షణం వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ పార్టీ డిమాండ్

తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ దేశంలోనే శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మహానగరాల్లో ఒకటి. కోటికి పైగా జనాభా ఉన్న ఈ మహానగరంలో లక్షలాది ప్రజలు, ఉద్యోగస్తులు, విద్యార్థులు బీఆర్ఎస్ హయాంలో ప్రారంభించిన మెట్రో రైలును తమ ప్రధాన రవాణా మార్గంగా ఉపయోగిస్తున్నారు. అయితే, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపాదించిన మెట్రో టికెట్ ధరల పెంపు ప్రతినిత్యం మెట్రోలో ప్రయాణించే పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలపై తీవ్రమైన ఆర్థిక భారం మోపనుంది. కాంగ్రెస్ సర్కారు తీరు చూస్తుంటే..

ఇప్పటికే రాష్ట్రంలోని కాంగ్రెస్ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ విధానాల వలన పెరిగిన పెట్రోల్ ధరలు, నిత్యవసర సరుకుల ధరల పెరుగుదల వలన పేద, మధ్య తరగతి వర్గాలపైన భారీగా

తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్‌లోని మెట్రో ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి లేఖ రాశారు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. మెట్రో ఛార్జీల పెంపు హైదరాబాద్‌లో నిత్యం రాకపోకలు సాగించే పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని లేఖలో వారు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ హయాంలో ప్రారంభమైన మెట్రోను నగరంలోని ప్రజలు తమ ప్రధాన రవాణా మార్గంగా వినియోగిస్తున్నారని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రభుత్వం మెట్రో టికెట్ ధరలను రూ.10 నుంచి రూ.20 వరకు పెంచితే నగరంలో నివసిస్తున్న సాధారణ ప్రయాణికుడి నెలసరి మెట్రో ప్రయాణం ఖర్చు రూ.500 నుంచి రూ.600 వరకు పెరుగుతుందని.. ఇది కుటుంబ బడ్జెట్‌పై ప్రభావం చంపుతుందని పేర్కొన్నారు. ప్రజా రవాణా వ్యవస్థల మొదటి ఉద్దేశం ప్రజలకు సరసమైన ధరలు అందుబాటులో ఉంచడం, వేగవంతమైన, నమ్మకమైన రావాణ సేవలను అందించడమేనని అన్నారు. కానీ ప్రభుత్వం మాత్రం దానికి విరుద్ధంగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆరోపించారు. అభివృద్ధి చెందిన అంతర్జాతీయ నగరాల్లోని 2లో..

## ట్యాంక్ బండ్‌పై తిరంగా ర్యాలీ



తొలిఅడుగు, హైదరాబాద్ : హైదరాబాద్ ట్యాంక్ బండ్ వేదికగా ఈరోజు (మే 17న) జరిగిన తిరంగా ర్యాలీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సహా పలువురు కీలక నేతలు పాల్గొన్నారు. ఈ ర్యాలీ ప్రారంభం కావడానికి ముందు, అక్కడకు భారీగా చేరుకున్న యువత, విద్యార్థులు, ఆర్మీ రిటైర్ అధికారులు, మహిళలు బీజేపీ శ్రేణుల మధ్య ఉత్సాహం 2లో..

# ముంబైలో బాంబు బెదిరింపుల కలకలం

మొదటిపేజీ తరువాయి

హెచ్చరించాడు. దీంతో భద్రతా సిబ్బంది అప్రమత్తమైంది. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కలిసి పోలీసులు రెండు ప్రాంతాల్లోనూ క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారు. గంటల తరబడి సాగిన ఈ సోదాల్లో ఎలాంటి అనుమానాస్పద వస్తువులు గానీ, పేలుడు పదార్థాలు గానీ లభించలేదు. అనంతరం, ఈ బెదిరింపు ఈ-మెయిల్ నకిలీదని విమానాశ్రయ పోలీసులు నిర్ధారించారు. ప్రజలను భయభ్రాంతులకు గురిచేసేందుకే ఆకతాయిలు ఇలాంటి చర్యలకు పాల్పడి ఉంటారని భావిస్తున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, భారతీయ న్యాయ సంహితలోని సంబంధిత సెక్షన్ల కింద గుర్తుతెలియని వ్యక్తిపై ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ-మెయిల్ ఐపీ అడ్రస్ ఆధారంగా నిందితుడిని గుర్తించేందుకు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ ఘటనతో ఆయా ప్రాంతాల్లో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. తనిఖీల అనంతరం అంతా సవ్యంగా ఉందని తెలియడంతో ప్రయాణికులు, హోటల్ సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

# భారత్ సుంకాలపై మరోసారి డొనాల్డ్ ట్రంప్ వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి



ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ, భారత్‌పై పలు ఆరోపణలు చేశారు. ప్రపంచంలోనే అత్యధికం సుంకాలు విధించే దేశాల్లో భారత్ ఒకటని ఆయన పేర్కొన్నారు. తమ దేశం నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై సుంకాలను 100 శాతం వరకు తగ్గించడానికి భారత్ అంగీకరించిందని ట్రంప్ వెల్లడించారు. భారత్‌తో వాణిజ్య ఒప్పందం విషయంలో తమకు తొందర లేదని, తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి అనేక దేశాలు ఆసక్తి చూపుతున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. గతంలో ట్రంప్ చేసిన ఇలాంటి వ్యాఖ్యలపై భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ స్పందించిన విషయం విదితమే. ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించకుండా, రెండు దేశాల మధ్య చర్చలు జరుగుతున్నాయని, ఇవి చాలా సంక్లిష్టమైన చర్చలని ఆయన అన్నారు. ప్రతి అంశంపైనా తుది నిర్ణయం తీసుకునే వరకు ఇవి కొనసాగుతాయని, వాణిజ్య ఒప్పందం ఇరు దేశాలకు పరస్పరం ప్రయోజనకరంగా ఉండాలని, అది ఖరారు అయ్యే వరకు దాని గురించి ప్రకటించడం తొందరపాటు

# కేదార్‌నాథ్‌లో కూలిన హెలికాప్టర్..!

మొదటిపేజీ తరువాయి

భాగాన్ని ప్రభావితం చేసే సాంకేతిక సమస్య కారణంగా అత్యవసర ల్యాండింగ్ జరిగింది. గర్వాల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ఈ సంఘటనను ధృవీకరించారు. పైలట్, ఆన్‌బోర్డ్ సిబ్బంది సకాలంలో స్పందించడం వల్ల ప్రాణనష్టం జరగలేదని సమాచారం. ఈ ఘటనపై ఎయిమ్స్ సీనియర్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ సందీప్ కుమార్ సింగ్ మాట్లాడుతూ.. కేదార్‌నాథ్‌లో ఒక రోగి కోసం హెలి-అంబులెన్స్ వెళ్లిందని. ల్యాండింగ్ సమయంలో సాంకేతిక లోపం తలెత్తిందని, ఈ ప్రక్రియలో హెలికాప్టర్ దెబ్బతిందని తెలిపారు. హెలికాప్టర్ వెనుక భాగం దెబ్బతిన్నట్లు చూపించే వీడియో కూడా బయటకు వచ్చింది. ఈ నెల ప్రారంభంలో అంటే మే 8న ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశి జిల్లాలో ఒక హెలికాప్టర్ కూలిపోవడంతో ఆరుగురు మరణించగా, ఒకరు గాయపడ్డారు. ఏడు సీట్ల హెలికాప్టర్ గంగోత్రి సమీపంలో కూలిపోయింది. ఈ సంఘటనను గర్వాల్ డివిజనల్ కమిషనర్ వినయ్ శంకర్ పాండే ధృవీకరించారు. సంఘటన జరిగిన వెంటనే, స్థానిక నివాసితులు మరియు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అత్యవసర రెస్క్యూ బృందాలు సంఘటన స్థలానికి చేరుకున్నాయి.

# ట్యాంక్ బండ్‌పై తిరంగా ర్యాలీ

మొదటిపేజీ తరువాయి

కనిపించింది. ఈ కార్యక్రమం ఆపరేషన్ సిందూర్ విజయంతో సైన్యానికి సంఘీభావంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ గవర్నర్ విద్యా సాగర్ రావు కూడా పాల్గొన్నారు. ఆయన ర్యాలీకి చేరుకోవడంతో అక్కడి వాతావరణం మరింత ఉత్సాహభరితంగా మారింది. అంబేద్కర్ విగ్రహం నుంచి స్వామి వివేకానంద విగ్రహం వరకు జరిగిన ఈ ర్యాలీ, భారత్ మతాకీ జై నినాదాలతో మార్మోగుతూ ట్యాంక్ బండ్ పరిసరాలను మరింత ఉత్సాహంగా మార్చింది.

- విద్యాసాగర్ రావు సంచలన వ్యాఖ్యలు

ఈ కార్యక్రమంలో మహారాష్ట్ర మాజీ గవర్నర్ విద్యాసాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ ఉగ్రవాదులకు అడ్డాగా మారిందన్నారు. కొన్ని రాజకీయ శక్తులు వారికి ఆశ్రయం ఇస్తున్నాయని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా రెచ్చిపోతున్న ఉగ్రవాదులకు ముగింపు పలకాలని ఆయన వ్యాఖ్యానించారు.

# బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తిస్తా

మొదటిపేజీ తరువాయి

ఏర్పాటు చేయగా, అన్ని పార్టీలకు చెందిన ఎంపీలకు వీటిలో స్థానం కల్పించారు. మే 22, 23 తేదీల్లో ఈ బృందాలు విదేశాలకు బయలుదేరనున్నాయి. ఈ బృందాలు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నాయి. తెలంగాణ నుంచి ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీకి కూడా ఒక బృందంలో చోటు దక్కింది. ఆయన బీజేపీ నేత బైజయంత్ జే పాండా నేతృత్వంలోని బృందంలో సభ్యుడిగా వ్యవహరించనున్నారు. ఈ బృందంలో నిషికాంత్ దూబే, ఫంగ్నోన్ కొన్యాక్, రేఖ శర్మ, సత్నామ్ సింగ్ సంధు, గులాం నబీ ఆజాద్ కూడా ఉన్నారు. వీరు యూకే, ఫ్రాన్స్, బెల్జియం, జర్మనీ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించనున్నారు. ఈ అవకాశంపై అసదుద్దీన్ ఒవైసీ స్పందిస్తూ, "ఇది దేశానికి సంబంధించిన ముఖ్యమైన బాధ్యత. పాకిస్థాన్ ఉగ్రవాదానికి మద్దతిస్తున్న తీరును అంతర్జాతీయ సమాజానికి వివరిస్తాం. కేంద్ర ప్రభుత్వం అప్పగించిన ఈ బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించడానికి నా వంతు కృషి చేస్తాను. అంతర్జాతీయ స్థాయిలో పాక్ నిజస్వరూపాన్ని బయటపెడతాం" అని తెలిపారు. ఈ పర్యటన పార్టీలకు అతీతమైనదని, బయలుదేరే ముందు మరింత వివరణాత్మక సమావేశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

# ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోండి

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వాలు సబ్సిడీలు ఇచ్చి మరీ ప్రజా రవాణా వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నాయని తెలిపారు. హైదరాబాద్‌ను విశ్వ నగరంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేస్తున్నప్పుడు నగరంలోని ప్రజా రవాణాను బలోపేతం చేసి, ప్రజలకు తక్కువ ఖర్చుతో అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరంఉందని లేఖలో పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం పేద, మధ్య తరగతి ప్రజలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుందని.. దీన్ని దృష్టిలో పెట్టుకొని మెట్రో ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు డిమాండ్ చేశారు. ప్రైవేటు కంపెనీల లాభనష్టాల లాభాల గురించి కాకుండా, ప్రజల గురించి ఆలోచించి తగు నిర్ణయం తీసుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కోరారు.

# వారిని ఇబ్బందులు పెట్టొద్దు

మొదటిపేజీ తరువాయి

నియోజకవర్గానికి సంబంధించి ఏజెన్సీ ప్రాంతాల్లో నూతన రోడ్లు, ప్రభుత్వ భవనాల నిర్మాణం, పెండింగ్ పనులు, పనుల పురోగతిపై మంత్రి సీతక్క సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పీసీసీఎఫ్ డాక్టర్ జి.అపర్ణ, ములుగు, మహబూబాబాద్ డీఎఫ్ఓలు, ఐటీడీఏ ఇంజనీర్లు, అధికారులు, కాంట్రాక్టర్లు పాల్గొన్నారు. అటవీ చట్టాలు, అభయారణ్య చట్టాలకు లోబడి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గుడులు, బడులు, ఆస్పత్రులు, కనీస మౌలిక సదుపాయాల కల్పనకు ఆర్వోఎఫ్ఆర్ చట్టం అడ్డుకాదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అందుకే అటవీ అభయారణ్య చట్టాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. ఏజెన్సీ ఏరియాల్లో దేవాదుల వంటి ప్రాజెక్టులు నిర్మించినప్పుడు, తరతరాలుగా అడవుల్లో నివసిస్తున్న ప్రజల అవసరం మేరకు రోడ్లు నిర్మించడంలో అభ్యంతరాలు ఎందుకని అటవీ శాఖ అధికారులను మంత్రి సీతక్క ప్రశ్నించారు. దుబ్బగూడెం, కొండపర్తి వంటి గ్రామాలకు రహదారులు లేకపోవడం వల్ల కనీసం అంబులెన్స్ వెళ్లే పరిస్థితి లేదని మంత్రి సీతక్క చెప్పారు. అందుకే నిబంధనల పేరుతో ప్రజలను ఇబ్బందులు పెట్టవద్దని మంత్రి సీతక్క సూచించారు. ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా పనులు



చేపట్టేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదని మంత్రి సీతక్క గుర్తు చేశారు. అటవీశాఖ అధికారులు, రోడ్లు భవనాలు, పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం, ఐటీడీఏ అధికారులు ప్రత్యేకంగా చొరవ తీసుకొని కనీస రహదారి సదుపాయాలు కల్పించాలని మంత్రి సీతక్క సూచించారు. మంత్రి సీతక్క ఆదేశాలతో కనీస రహదారుల నిర్మాణానికి ఎలాంటి ఆటంకాలు కల్పించబోమని అటవీ అధికారులు చెప్పారు. అటవీ, అభయారణ్య చట్టాలు నిబంధనలకు అనుగుణంగా రోడ్లు, కల్వర్టులు, లోకాజ్ వేల నిర్మాణానికి ప్రత్యామ్నాయ మార్గం చూస్తామని పీసీసీఎఫ్, అటవీ శాఖ అధికారులు, డీఎఫ్ఓలు హామీ ఇచ్చారు. తారు, సిమెంట్ రోడ్ల నిర్మాణానికి అటవీ అభయారణ్య చట్టాలు అంగీకరించని పక్షంలో పటిష్టంగా ఉండేలా గ్రావెల్, మట్టి రోడ్ల నిర్మాణాలను చేపడతామని అటవీశాఖ అధికారులు చెప్పారు. ములుగు నియోజకవర్గ ఏజెన్సీలో పెండింగ్ పనుల జాబితాను అటవీ శాఖ అధికారులకు అందించి.. ఆర్ అండ్ బీ ఇంజనీరింగ్ విభాగంతో చర్చించి పనులు త్వరగా పూర్తి చేయాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు.

# కాళేశ్వర క్షేత్రం.. భక్తజన సందోహం

మొదటిపేజీ తరువాయి

శ్రీధర్‌బాబు దగ్గరుండి పుష్కర ఏర్పాట్లను పర్యవేక్షించారని ప్రశంసించారు.

– వర్షంతో భక్తుల ఇక్కట్లు..

వర్షం కారణంగా సరస్వతీ పుష్కరఘాట్ పరిసరాల్లో ఏర్పాటు చేసిన తాత్కాలిక నిర్మాణాలు, టెంట్ సిటీ దెబ్బతిన్నాయి. భారీ కటౌట్లు, ఫ్లెక్సీలు, టెంట్లు కూలిపోయాయి. విద్యుత్ సరఫరా వ్యవస్థ ధ్వంసమైంది. దాంతో అధికారులు ఉదయం 9గంటల వరకు యుద్ధప్రాతిదికన మరమ్మతులు చేసి సరఫరాను పునరుద్ధరించారు. కలెక్టర్ రాహుల్ శర్మ దగ్గరుండి పరిస్థితిని సమీక్షించగా.. పోలీసులు రద్దీ నిర్వహణ చేపట్టారు. అయితే ఊహించని రీతిలో భక్తులు రావడం, అందుకు తగ్గట్లుగా ఏర్పాట్లు లేకపోవడంతో 7కి.మీ. మేర వాహనాలు నిలిచిపోయాయి. కాగా, ప్రైవేటు వాహనాల్లో వచ్చిన భక్తుల నుంచి గ్రామపంచాయతీ




కాంట్రాక్టర్లు ముక్కుపిండి టోల్ వసూలు చేయడం, దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతో సర్దుకున్న అధికారులు శుక్రవారం నుంచి టోల్ వసూళ్లను నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు.

# నేడు, రేపు మోస్తరు వానలు

తొలిఅడుగు, హైదరాబాద్ : పరిస్థితులు అనుకూలంగా ఉండటంతో నైరుతి రుతుపవనాలు మరింత చురుగ్గా కదులుతున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. దక్షిణ తెలంగాణ, పరిసర ప్రాంతాల్లో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఆది, సోమవారాల్లో రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు చాలాచోట్ల కురిసే అవకాశముందని వెల్లడించింది. మూడు రోజుల పాటు ఎండలు తక్కువే ఉంటాయని.. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3–5 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశముందని వివరించింది. కాగా, రాష్ట్రంలో వడదెబ్బకు ఇద్దరు.. పిడుగుపాటుకు మరో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. రెండు, మూడు రోజులుగా అక్కడక్కడ కురుస్తున్న వర్షాల ప్రభావంతో ఎండల తీవ్రత కాస్త తగ్గింది. శనివారం పెద్దపల్లి జిల్లా జూలపల్లిలో అత్యధికంగా 41.7 డిగ్రీలు నమోదైంది. నల్లగొండ జిల్లా డిండి మండలం సింగరాజుపల్లిలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు పానుగోటి రామేశ్వర్‌రావు (60), ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామచంద్రపురంలో తొర్లపాటి దాసు (80) వడదెబ్బకు అస్వస్థత చెంది మృతి చెందారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి చేసిన వంటేరు ప్రతాప్ రెడ్డి



తొలిఅడుగు, గజ్వేల్, మే 17 : గజ్వేల్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను 47 మంది లబ్ధిదారులకు గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ ...ముఖ్యమంత్రి సహాయ నిధిని ప్రైవేట్ ఆసుపత్రులలో చికిత్స పొందుతున్న వారు సద్వినియోగం చేసుకోవాలని వంటేరు కోరారు. గతంలోని కేసీఆర్ ప్రభుత్వంలో లక్షలాదిమందికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆదుకోవడం జరిగిందని వంటేరు ప్రతాపరెడ్డి తెలిపారు. ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స కోసం ప్రజలు బయట నుండి అప్పులు చేసి వైద్యాన్ని చేయించుకోవడం జరుగుతుందన్నారు. గతంలోని కేసిఆర్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కుల మంజూరు లో గరిష్ట మొత్తాన్ని ఇచ్చేది అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రిలీఫ్ ఫండ్ మంజూరులో కూడా కోతలను విధించడం తక్కువ అమౌంట్ను సాంక్షన్ చేయడం బాధాకరమన్నారు. గజ్వేల్ కు చెందిన గుంటుకు బాలకృష్ణ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్సకు దాదాపు 47 లక్షల వరకు ఖర్చు పెట్టడం జరిగిందన్నారు. 47 లక్షల బిల్లును సీఎంఆర్ఎఫ్ కు అప్లై చేస్తే 60 వేల రూపాయలను కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు చేయడం చాలా దారుణం అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి సీఎం రిలీఫ్ ఫండ్ నిధులను పెంచి ఎంఆర్ఎఫ్ అప్లికేషన్ పెట్టుకున్న వారికి గరిష్ట మొత్తం మంజూరు చేసి ఆదుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో గజ్వేల్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్సి రాజమౌళి, మండల పార్టీ అధ్యక్షుడు బెండ మధు, పట్టణ అధ్యక్షుడు నవాజ్ మీరా, వర్గల్ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, కౌన్సిలర్లు ఉప్పల మెట్టయ్య మరికంటి కనకయ్య, గుంటుకు రాజు, రహీం హైదర్ పటేల్, ఉపేందర్ రెడ్డి, కిరణ్ గౌడ్, ఉమర్, అహ్మద్, అబ్దుల్, రాజు, కరీం లబ్ధిదారులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ మోడల్ ఇల్లుకు స్థలం కేటాయింపు

- జనాకర్షణ ప్రదేశం లో మోడల్ ఇల్లు నిర్మించాలి
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్



తొలి అడుగు, చిన్నకోడూరు, మే 17 : మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు ను విశాలమైన ప్రదేశం లో జనాకర్షణ ప్రాంతం లో నిర్మించాలని చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నిరుపేద కుటుంబానికి పక్క ఇందిరమ్మ ఇల్లు అనే ఉద్దేశ్యంతో రాష్ట్ర వ్యాప్తంగా మొదటగా అన్ని మండల కేంద్రాలలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందన్నారు. అందులో భాగంగా చిన్నకోడూరు మండల కేంద్రం లో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ స్థలం ఎంపికలో గతంలో కేటాయించిన ఐకేపీ కార్యాలయ వెనుక భాగంలో కాకుండా దానిని వెంటనే నిలిపివేసి తహసీల్దార్ ఆఫీస్ ముందు భాగం లో విశాలంగా జనాకర్షణ ప్రదేశం లో నిర్మించాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన ఈ విషయాన్ని నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరి కృష్ణ దృష్టి కి తీసుకువెళితే వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించాలని తెలియజేయడం జరిగింది. అంతేకాకుండా నియోజకవర్గ ఇంచార్జ్ ఆదేశాల తో మండల కాంగ్రెస్ టీం మరియు అధికారుల తో కలిసి ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించే ప్రాంతాన్ని పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమం లో అధికారులు ఎంపీడీఓ జనార్దన్, హౌసింగ్ డీఈ శంకర్, కాంగ్రెస్ పార్టీ మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం యాదవ్, %ఎస్% సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్,యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుతా జయంత్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్, యూత్ కాంగ్రెస్ తాజా ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, నాయకులు మాసం శేషు, మంద శ్రీకాంత్, అనుపటి విజయ్ కుమార్, గాజుల రవి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ప్రారంభోత్సవ

తొలిఅడుగు, ధర్మపురి, మే 17 : బుగ్గారం మండల కేంద్రంలో నిర్వహించిన భూ భారతి చట్టం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలెందర్ రెడ్డి మరియు మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గుండాటి గోపిక ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు తరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గొల్ల తిరుపతి, డైరెక్టర్లు, మాజీ సర్పంచ్ మెరుగు మురళి గౌడ్ బిసి సెల్ అధ్యక్షులు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, మండల నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఆంజనేయ స్వాములకు అన్నదానం





తొలిఅడుగు, జనగాం, మే 17 : జనగామ పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్న ఆంజనేయ స్వామి ఆలయంలో ఆంజనేయ స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. జీవన్ గ్రీన్ హోప్ సొసైటీ చైర్మన్ దూసరి ధనలక్ష్మి శ్రీకాంత్ ఆధ్వర్యంలో జనగామ జిల్లా14వ వార్డు అంబేద్కర్ నగర్ ప్రాంతంలో హనుమాన్ స్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దుసరి ధనలక్ష్మి శ్రీకాంత్ మాట్లాడుతూ సమస్త ప్రజల ఆరోగ్యం, పిల్లలు, యువత భవిష్యత్ అభివృద్ధి కోసం, వర్షాలు సమృద్ధిగా కురవాలని ప్రార్థనలు నిర్వహించారు. 14వ వార్డు ప్రాంతం శుభ్రంగా, ఆరోగ్యంగా ఉండాలనే ఆశయంతో ఈ కార్యక్రమం నిర్వహించబడిందన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని ధనలక్ష్మి శ్రీకాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భవిష్యత్తులో ప్రకృతి పరిరక్షణ, విద్య, ఆరోగ్యం వంటి అంశాలపై మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టే లక్ష్యంతో సొసైటీ పని చేస్తోందన్నారు.

# గీత కార్మికులను వేధింపులకు గురి చేస్తున్న ఖాతా ప్రవీణ్ పద్ధతి మార్చుకోవాలి :

- కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపిలి



తొలిఅడుగు, జనగామ, మే17 : జనగామ రూరల్ జనగామ జిల్లా పసరమడ్ల గ్రామంలో కల్లుగీత కార్మికులను వృత్తిని లక్ష్యంగా చేసుకొని గీత కార్మికులు కల్తీ కల్లు అమ్ముతున్నారని లైసెన్సులు లేకుండా ఇల్లీగల్ టాపింగ్ చేస్తున్నారని అసత్య ఆరోపణలతో ఫిర్యాదులతో గీత కార్మికులను వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్న హైదరాబాద్ కు చెందిన మున్నూరు కాపు కులస్తుడు ఖాతా ప్రవీణ్ కల్లుగీత వృత్తి వ్యతిరేక వేధింపు చర్యలను పద్ధతులను మానుకోవాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి హితవు పలికారు ఈరోజు ఉదయం 11 గంటలకు పసరమడ్ల గ్రామంలోని తాటి వనంలోని శ్రీ కంఠమహేశ్వర గుడి ప్రాంగణంలో గ్రామ టీవిట్టి నాయకులు కుర్రముల సిద్దయ్య కుర్రముల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి బూడిద గోపి జిల్లా కార్యదర్శి బాల్నే వెంకటమల్లయ్య మాట్లాడుతూ జనగామ ప్రాంతంలో ప్రకృతి పానీయం తాటికల్లును పసరమడ్ల గ్రామ గీతాకార్మికులు చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు పట్టణ ప్రజలకు అందిస్తూ వారి శారీరక దేహదారుఢ్య మానసిక ఉల్లాసానికి పేదవారి డ్రింక్ అయిన కల్లును అందిస్తున్నారని తెలిపారు. ఈగ్రామంలో 63 మంది లైసెన్స్ కలిగిన గీత కార్మికులు తాటి చెట్లను ఎక్కుతున్నారు. అలాగే 200 కుటుంబాలు కల్లుగీత వృత్తిని ఆధారం చేసుకుని జీవిస్తున్నాయి ఈ గీత కార్మికుల ఉపాధి మీద వృత్తి మీద దెబ్బతీయడం కోసం హైదరాబాద్ నగరానికి చెందిన మున్నూరు కాపు కులస్తుడు ఖాతా ప్రవీణ్ గత కొంతకాలంగా కల్లుగీత కార్మికులు లైసెన్సులు లేకుండా ఇల్లీగల్ టాపింగులు చేస్తున్నారని అలాగే కల్లు కల్తీ చేసి అమ్మకాలు సాగిస్తున్నారని ఆరోపణలు చేస్తూ ఎక్సైజ్ జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసి వృత్తి వ్యతిరేక చర్యలకు పాల్పడుతున్నారని దుయ్యబట్టారు. ఖాతా ప్రవీణ్ తన భూమి పక్క రైతులు కడారు శివ బొందుగుల కిష్టయ్య గార్ల మధ్యన భూమి గట్ల వివాదాలు కొనసాగుతా ఉన్నాయి. ఈ పంచాయతీలో దూడల రాజు కల్లెపు భాను కల్లెపు మధు శివకు కిష్టయ్యకు అనుకూలంగా కోర్టులో సాక్ష్యం చెప్పారని తనకు అనుకూలంగా సాక్ష్యం చెప్పలేదు కాబట్టి ఖాతా ప్రవీణ్ మనసులో దురుద్దేశం పెట్టుకొని గీత కార్మికులను లక్ష్యంగా చేసుకొని వృత్తిని దెబ్బతీయడం కోసం తప్పుడు చర్యలను పద్ధతులకు పాల్పడుతున్నాడు. ఈవిధంగా గీత కార్మికులను వేధింపులకు గురి చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అధికారులు నిష్పక్షపాతంగా వ్యవహరించి ఖాతా ప్రవీణ్ తప్పుడు చర్యలను అడ్డుకట్ట వేసి అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు మార్క ఉపేందర్ వడ్లకొండ వెంకటేశ్వర్లు కుర్రముల పరుశరాములు రాంపల్లి మైసగౌడ్ సుధాగోని అంజనేయులు కొర్రెముల చంద్రమౌళి తాందూరి ఆంజనేయులు కుర్రేముల ఆంజనేయులు దూడల మైసగౌడ్ దూడల శ్రీధర్ కుర్రముల శ్రీను కుర్రముల నాగభూషణం మదనగిరి శంకర్ కుర్రేముల చిన్న రాములు కన్న పవన్ దూడల రాజు కుర్రెముల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైలు నుంచి జారీపడి గుర్తు తెలియని వ్యక్తి మృతి..

**– కడియాల కుంట తండా సమీపంలో ఘటన..**



తొలి అడుగు, షాద్ నగర్, మే 17 : రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండలం పరిధిలో కడియాల కుంట తండా సమీపంలో రైలు నుంచి జారీ పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు.సుమారుగా మూడు రోజులుగా క్రితం మరణించి ఉండవచ్చు అని పోలీసులు భవిస్తున్నారు..తండా సమీపంలో దుర్వాసన రావడంతో చూడగా ఓ వ్యక్తి మృతి చెంది ఉన్నాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుకుని మృతు దేహాని పోస్ట్ మార్టం నిమిత్తం మహబూబ్ నగర్ ప్రభుత్వం ఆస్పత్రికి తరలించారు. మహబూబ్ నగర్ స్టేషన్ మాస్టర్ విష్ణువర్ధన్ పిర్యాదు మేరకు షాద్ నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ ఢిల్లీ మల్లేశ్వర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నాడు. మృతుడు బ్లూ కలర్ జీన్స్, బ్లాక్ కలర్ టీషర్ట్ ధరించాడు.. మృతుడి యొక్క వివరాలు తెలిస్తే షాద్ నగర్ రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

# భారత సైన్యం విజయానికి శతకోట్ల వందనాలు

**– బీజేపీ షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య..**




తొలి అడుగు, షాద్ నగర్, మే 17 : భారతదేశ ఆర్మీ ఆపరేషన్ సింధూర్ ను విజయవంతం చేసిన సందర్భంగా హైదరాబాద్ నడిబొడ్డున ట్యాంక్ బాండ్ దగ్గర పార్టీలకు అతీతంగా దాదాపు 50 వేల మందితో త్రివర్ణ పతాక ర్యాలీ నిర్వహించబడతున్నది ఇట్టి కార్యక్రమానికి బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందే బాబయ్య వారి బృందం షాద్ నగర్ నుంచి బయలుదేరుతున్నది ఈ సందర్భంగా బిజెపి షాద్ నగర్ ఇంచార్జ్ అందె బాబయ్య మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్ విజయవంతం చేయడం ద్వారా భారత ఆర్మీ దేశ గౌరవాన్ని ప్రపంచానికి చాటింది. ఈ గర్వకారణ ఘటనకు ప్రతి భారతీయుడు తలెత్తి గర్వపడాలి. దేశభక్తి అంటే ఒక పార్టీకి పరిమితమయ్యే విషయం కాదు, ఇది ప్రతి భారతీయుని హృదయంలో ఉంటే గర్వ క్షణం. మేము షాద్‌నగర్ నుండి ఈ త్రివర్ణ ర్యాలీలో పాల్గొనడం గొప్ప గౌరవంగా భావిస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాల్చాలం మురళి అందే నర్సింహ మోట శ్రీను,సుబ్బు,పండుగ అంజి,ప్రశాంత్,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# వెలిజర్ల గ్రామంలో ఘనంగా రెండవ రోజు బొడ్రాయి మహొత్సవం వేడుకలు..

తొలి అడుగు, షాద్ నగర్, మే 17 : ఫరూఖ్ నగర్ మండల కేంద్రంలోని వెలిజర్ల గ్రామంలో బొడ్రాయి 2వ రోజు పూజలు అత్యంత వైభవంగా శనివారం జరిగాయి. దేవత విగ్రహాలకు మరియు బొడ్రాయి బీఎస్పీ రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ దొడ్డి శ్రీనివాస్ రాజేశ్వరి ప్రత్యేక పూజలు హొమ కార్యక్రమంలో పాల్గొన్నారు.. హొమంలో పలువురు దంపతులు కూర్చుకొని ప్రత్యేక పూజలు, లక్ష్మిగణపతి హొమం తదితర అర్చనలను జరిపించారు. ముందుగా అడవిలో నుంచి పుట్టమన్ను తెచ్చి యజ్ఞశాలలో ప్రత్యేక పూజలు చేశారు.గ్రామ దేవతలకు దూప దీప నైవేద్యాలు సమర్పించి జలాలతో అభిషేకం చేశారు..అనంతరం బొడ్రాయి కమిటీ, గ్రామస్తులకు అర్చకులు అశీర్వచనాన్ని అందజేశారు... ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





# తెలంగాణ రైతులకు కష్టాలు అందాల భామలకు ఖర్చులు..

**– రంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ సాంస్కృతిక శాఖ కో కన్వీనర్ కర్రెడ్ల నరేందర్ రెడ్డి..**



తొలి అడుగు, షాద్ నగర్, మే 17 : తెలంగాణ రాష్ట్రంలో ఏర్పాటు చేసినటువంటి అందాల పోటీల గురించి భారతీయ జనతా పార్టీ నాయకులు కర్రెడ్ల నరేందర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిరైతు బంధు మరిచి రుణమాఫీ ఎగనామం పెట్టి అందాల పోటీలకు అంత ఖర్చు చేయడం అవసరమా అని డిమాండ్ చేస్తున్నాం. అన్నమో రామచంద్ర అంటూ రైతులు అప్పులు చేసి పంటలు పండిస్తుంటే సరియైన ధరలు లేక పంటలు పండక దివాలా తీస్తున్న రైతాంగాన్ని పట్టించుకోకుండా అందాల పోటీలపై అంత ఆసక్తి చూపించడం సరికాదంటున్నాము వారికి అయ్యే ఖర్చు రైతులకు మేలు జరిగే విధంగా చేస్తే ఎంతో బాగుండేది అని కూడా డిమాండ్ చేస్తున్నాం.ఇచ్చిన హామీలను నెరవేర్చమని మరోసారి గుర్తు చేస్తున్నాం లేదు మాకు చాతకాదు అంటే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరఫున డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రతాప్ రెడ్డి, తిరుపతి, కృష్ణ,జయపాల్ రెడ్డి,గోపాల్ రెడ్డి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యుత్ స్తంబాలు ఇరిగి ఐదు పశువులుమృతి.!

తొలిఅడుగు, మే 17 : విద్యుత్ తీగలు తేగి పశువులకు తగలడంతో అక్కడికక్కడే పశువులు మృతి చెందాయి. వివరాలు,మండలంలో సూరారం గ్రామానికి చెందిన సూర్య,లక్ష్మి,నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు లకు చెందిన పశువులు సుమారుగా ఉదయం 9గంటల సమయంలో పంట పొలాల్లో మేత మేస్తుండగా రెండు ఎడ్లు పోట్లాడుకుంటూ దగ్గరలో ఉన్న విద్యుత్ స్తంభానికి తగలడంతో విద్యుత్ స్తంభం విరిగి, తీగలు తేగి పక్కనే ఉన్న మూడు ఆవుల మీద పడటంతో, ఆవులు మరియు పోట్లాడిన రెండు ఎడ్లు, మొత్తం ఐదు పశువులు విద్యుత్ తీగలకు తలిగి మృతి చెందాయి. పశువుల చనిపోవడంతో పశువుల యజమానులు పశువుల పై పడి రోధించిన ఘటన గ్రామస్తుల హృదయాలను కలిసి వేసింది. గ్రామస్తుల ద్వారా సమాచారం తెలుసుకున్న , విద్యుత్ శాఖ ఏఈ సతీష్ ప్రమాద జరిగిన తీరును పరిశీలించారు.



# వైరా లో మెగా జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించిన.!

**తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు , వైరా ఎమ్మెల్యే శ్రీ మాలోత్ రాందాస్ నాయక్**




తొలిఅడుగు, వైరా, మే 17 : నియోజకవర్గంలో గౌరవ శాసన సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ వైరా నియోజకవర్గ యువత యువకులకు ఉద్యోగ కల్పన కోసం వైరా నియోజకవర్గ కేంద్రంలో మెగా జాబ్ మేళాను ఈ నెల 24-05-2025 న శనివారం నాడు నిర్వహించనున్నారు. ఈ ఉద్యోగ కల్పన మెగా జాబ్ ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని దానికి సంబంధించిన పోస్టర్ ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు వారి స్వగృహంలో వైరా ఎమ్మెల్యే మాలో రామదాసు నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు , జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ , పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్, వైరా మండల పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, కొనిజర్ల మండల పార్టీ అధ్యక్షులు వడ్డే నారాయణరావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, వైరా నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, కన్నెగంటి నగేష్, పణితి శ్రీను, నాయకులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు మొక్క శేఖర్ గౌడ్, యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, నల్లపు దుర్గాప్రసాద్, డాక్టర్ రవి, తదితరలు పాల్గొన్నారు.

# తగ్గిన టీవీఎస్ ఐక్యూబ్ ధర



న్యూఢిల్లీ,తొలిఅడుగు, : ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ టీవీఎస్ కీలక నిర్ణయం తీసుకున్నది. తన ఎలక్ట్రిక్ స్కూటర్ మాడల్ ఐక్యూబ్ ధరను భారీగా తగ్గించింది. బ్యాటరీ కెపాసిటీని పెంచడంతోపాటు ధరను రూ.26 వేల వరకు దించింది. ఐక్యూబ్, ఐక్యూబ్ ఎస్ మాడళ్ల ధరలను రూ.16 వేలు తగ్గించిన సంస్థ..ఐక్యూబ్ ఎస్‌టీ మాడళ్లను రూ.26 వేలకు తగ్గించింది. దీంతో ఐక్యూబ్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.31 లక్షలకు దిగిరాగా, గరిష్ఠ ధర రూ.1.59 లక్షలకు తగ్గింది. ఈ ధరలు వెంటనే అమలులోకి రానున్నట్లు పేర్కొంది. అలాగే బ్యాటరీ కెపాసిటీని 3.4 కిలోవాట్ల నుంచి 3.5 కిలోవాట్లకు పెంచిన సంస్థ..మరో మాడల్‌ను 5.1 కిలోవాట్ల నుంచి 5.3 కిలోవాట్లకు పెంచింది. సింగిల్ చార్జింగ్‌తో ఐక్యూబ్ ఎస్ మాడల్ 145 కిలోమీటర్లు, ఐక్యూబ్ ఎస్‌టీ మాడల్ 212 కిలోమీటర్లు ప్రయాణించనున్నది.

# సంపాదకీయం

అసిస్టెంట్ ప్రొఫెసర్ల
నియామకాల్లో అన్యాయం

తెలంగాణలోని విశ్వవిద్యాలయాల్లో డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపడం అభినందించ దగ్గ విషయం. గత దశాబ్ది తెలంగాణలో విద్యావ్యవస్థ అభివృద్ధికి అనేక పరిమి తులు ఏర్పడ్డాయి. ప్రాథ మిక విద్య మొదలు ఉన్నత విద్యవరకు గత ప్రభుత్వం సరైన దృష్టి సారించలేదన్న విషయాన్ని గత ప్రభుత్వాన్ని గద్దె దించి తెలంగాణ సమాజం అర్థం చేయించింది. ఏ సమాజంలో నైనా విద్య మొదటి ప్రాధాన్యత అవ్వాలి. కానీ, మన రాష్ట్రంలో ఆ పరిస్థితి లేదు. కర్ణుని చావుకి సవాలక్ష కారణాలంటూ దీనికి అనేక కారణాలు న్నాయి.కానీ, వర్తమాన సమాజం ఈ పరిస్థితి మారాలని కోరుకుం టున్నది. ప్రపంచీకరణ ప్రభావం, పెట్టుబడి ప్రవాహం వల్ల విద్య ప్రాథమిక హక్కుగా, నైతిక బాధ్యతగా గుర్తించ బడటం లేదు. కేవలం ఒక పారిశ్రామిక రంగంగా తయారైంది. తెలంగాణ రాజధానిగా, మిని ఇండియాగా పిలవబడుతున్న హైదరాబాద్‌లో ఉన్నత విద్య ముఖ్యంగా ప్రయివేటు రంగం చేతుల్లోకి వెళ్లిపోయింది. ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యపై దృష్టిని కేంద్రీకరించడం లేదు. గత మూడు దశాబ్దాలుగా నెలకొన్న రాజకీయ, ఆర్థిక కారణాల వల్ల దేశవ్యాప్తంగా ఒక అసమ సమాజం ఏర్పడింది. దీనివల్ల పేద, మధ్య తరగతి వర్గాలకు నాణ్యమైన విద్య దూరమైంది, ఈ పరిస్థితి మారాలి. రాష్ట్రంలో ఉన్నత విద్యాశాఖ పరిధిలోని పన్నెండు విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి విధి, విధానాలను 4ఏప్రిల్ 2025 జీవో నెంబర్21 ద్వారా ఖరారు చేసింది. ఇది నియ మించిన ఉన్నతస్థాయి కమిటీ ఈ సిఫారసులను చేసినట్లు, వాటిని ఆమోదించినట్లు ప్రకటిం చింది. నిజానికి ఈ విశ్వవిద్యాలయాల్లో గత ఇరవైయేండ్లుగా పనిచేస్తున్న కాంట్రాక్ట్, పార్ట్ టైమ్ అధ్యాపకుల స్థానాన్ని నిర్ధారించకుండా రిక్రూట్‌మెంట్ ప్రస్తావన తీసుకురావడం ద్వారా గత నెలరోజులుగా వివిధ రూపాల్లో నిరసన వ్యక్తమ వుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ఇక జీవో 21ని క్షుణ్ణంగా పరిశీలిస్తే గనుక గతంలో ఉన్న నిబంధనల స్థానంలో మూడు దశల స్క్రూటినీ విధానాన్ని అనుసరిస్తూ విశ్వవిద్యాల యాలు ఖాళీలను భర్తీ చేయాలని ప్రతిపాదించింది. ఈ విధా నాలను ప్రతీ విశ్వవిద్యాలయం తమ పాలకమండలిలో ప్రవేశపెట్టి, ఆమోదించుకోవాల్సి ఉంటు ందని ఉన్నత విద్యామండలి సూచించింది. జీవో నెం. 21 అనుబంధం 1లో ఎ,బి,సి అనే విభజనల్లో స్క్రూటినీ విధా నాలను సూచించింది. ఈ మూడు దశల్లో అభ్యర్థి విషయ పరి జ్ఞానం, సబ్జెక్ట్ ప్రెజెంటేషన్, రీసెర్చ్ ఆప్టిట్యూడ్, వ్యక్తిత్వాల ఆధా రంగా మార్కులు కేటాయిస్తుంది. ఇది మా ర్కుల విభజన, స్క్రూటినీ విధా నం. ఇది సహజ న్యాయానికి, యూజీసి నిబంధనలకు పూర్తి విరుద్ధం

ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన స్క్రూటినింగ్ విధా నాలను లోతుగా గమనిస్తే అనేక లోటు పాట్లు ఉన్నాయనే విషయం అర్థమవు తున్నది. అసిస్టెంట్ ప్రొఫెసర్ల భర్తీకి సంబం ధించి ఇప్పటివరకు రెండు దశల స్క్రూటినీ పద్ధతినే పాటిస్తున్నారు. మొదటి దశలో ఎపిఐ స్కోర్ వంద మార్కులు, ఇంటర్వ్యూ, ప్రజం టేషన్‌కి యాభై మార్కులను కేటాయి స్తారు. ఈ పద్ధతినే చాలా వరకు కేంద్రీయ విశ్వ విద్యాల యాలు అనుసరిస్తున్నాయి. కానీ, తెలంగాణ ఉన్నత విద్యామండలి ప్రతిపాదిత కమిటీ రూపొం దించిన ఈ జీవోలో ఈ పద్ధతిని మార్చారు. స్క్రూటినింగ్ విధానాన్ని మూడు దశలకు పెంచి, ఎ- 50, బి - 30, సి - 20 అని మార్కులకు పరిమితం చేస్తూ, మిగతా వాటితో కలపకుండా వాటిని కట్టడి చేశారు. ఇది అనాలోచిత నిర్ణయం. ఇక ప్రతిపాదిత 'ఎ' దశలో పీహెచ్‌డీకి పది మార్కులు మాత్రమే కేటాయిం చారు. నిజానికి దేశవ్యాప్తంగా చాలా రాష్ట్రాలు, కేంద్రీయ విశ్వవిద్యాలయాలు అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకాల్లో 25 నుండి 30 మార్కులను కేటాయిస్తున్నాయి. ఇక్కడ గమనించాల్సిన విషయమేమిటంటే అత్యున్నత డిగ్రీగా పేరు ఉన్న పీహెచ్‌డీ కన్నా, పీజీకి మార్కులు అధికంగా కేటాయించారు. ఇదెక్కడి విధానమో జీవో రూపకర్తలకే తెలియాలి.అలాగే బోధనాను భవానికి ఏడాదికి ఒక మార్కు చొప్పున గరిష్టంగా పది మార్కులిస్తున్నారు. అలాగేపోస్ట్ డాక్టోరల్, రీసెర్చ్ అసోసియేట్ షిప్‌లకి సంబంధించి ఐదు మార్కులు వేస్తున్నారు.ఇందులో అభ్యర్థి ముప్తై మార్కుల్లో సాధిం చిన మార్కుల ఆధారంగానే ప్రతి పాదిత సి దశలోకి 1:5 పద్ధతిలో ఎంపిక చేస్తామని ప్రకటించారు. దీనివల్ల నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసుకున్న అభ్యర్థులు బోధన, పరిశోధా నుభవం విష యంలో తీవ్రంగా నష్ట పోతున్నారు. స్క్రూటినీ అనేది అభ్యర్థి మెరిట్ ఆధారంగా జర గాలి కానీ, ఇందులో అనుభవం పేరుతో స్క్రూటినీ జరుగుతుంది. ఇది సహజ న్యాయ సూత్రానికి వ్యతిరేకం. అలాగే ఎటువంటి వివక్షత చూపకుండా సమాన అవకాశాలు కల్పించే భారత రాజ్యాంగం ఆర్టికల్ 16కి ఈజీవో పూర్తి విరుద్ధం. ముప్తై మార్కుల్లో నూత నంగా పీహెచ్‌డీ పూర్తి చేసు కున్న అభ్యర్థి సహజంగానే పదిహేను మార్కులు కోల్పో తాడు. సగం మార్కులు కోల్పోయిన తర్వాత మిగతా పదిహేను మార్కులకు పోటీ పడి తర్వాతి దశలోకి ఎలా వెళ్లగలరు? ఇంత స్పష్టంగా సమస్య అర్థమవు తుంది. అభ్యర్థి మెరిట్‌ను ప్రతి పాదిత స్థానానికి సూచించిన అర్హతల్లో చూడాలి కానీ, అనుభవం ఏనాటికీ మెరిట్ కాజాలదు. ఈ అభ్యంతరం పట్ల ఈ జీవో రూపకర్తలు ప్రత్యేకంగా దృష్టి సారించాల్సిన అవ సరం ఉంది. అయినా విశ్వ విద్యాలయ స్థాయి అధ్యాపక స్థితికి మొదటి అడుగు (డోర్‌స్టెప్) అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ స్థానా నికి ఎక్స్‌పీరియన్స్‌ని ప్రధానం చేసి, ఈ మార్కుల తోనే స్క్రూటినీ చేస్తామని చెప్పడం అప్రజాస్వామికం. 'బి' దశలోకి వచ్చిన అభ్యర్థి మెరిట్‌ని పరిగణలోకి తీసుకోకుండా "బోధనానుభవం, పరిశోధానుభవం" పేరుతో మార్కులను కేటా యించి, ఇంటర్వ్యూ దశలోకి పంపుతున్నారు. దీనివల్ల బోధన, పరిశోధనలపై మక్కువతో ఉన్న నూతన అభ్యర్థులకు ఉన్నత విద్యామండలి ప్రతిపాదించిన విధి, విధానాలే అడ్డంకిగా మారు తున్నాయి. వీరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌షిప్‌కి అనర్హులని నూటికి నూరు శాతం ప్రకటిస్తు న్నాయి. యూనివర్సిటీల్లో పనిచేస్తున్న పార్ట్ టైం అధ్యాపకుల బోధనానుభవాన్ని పరిగణలోకి తీసుకోవడం లేదు. విచిత్రమేమిటంటే యూని వర్సిటీ పరిధిలోని ప్రయివేటు కళాశాలల్లో పని చేస్తున్న వారికి సర్వీసును అంగీకరిస్తూ, మాతృ విశ్వవిద్యాలయాల్లో బోధన చేస్తున్నవారికి సర్వీసును పరిగణలోకి తీసుకోకపోవడం. వర్సిటీ పరీక్ష పెట్టి, ఇంటర్వ్యూ చేసి పార్ట్ టైమ్ బోధకులను ఎంపిక చేసింది. యూని వర్సిటీలు అధ్యాపకులను ఎంపిక చేసిన ఈ విధానం మంచిది కాదా? తనని తానే దోషి అని పిలుచు కుంటుందా? అనే విషయాలను తేల్చాల్సిన అవసరం ఉంది. అలాగే ఈ జీవోలో ప్రస్తావిం చిన 'ఎ' దశ స్క్రూటినీ విధానం ఆబ్జెక్టివిటీకి దగ్గరగా ఉంది. కానీ, బి, సి దశల్లో కేటాయించిన మార్కుల విషయంలో సబ్జెక్టివిటీ చోటుచేసుకునే అవకాశం ఎక్కువగా ఉంది. ఉన్నత విద్యా సంస్థల్లో బాధ్యతాయుతమైన అసిస్టెంట్ ప్రొఫె సర్ల నియామకం పారదర్శకంగా, న్యాయంగా జరగాలంటే ఈ జీవోలోని అంశాలను మరింత పారదర్శకంగా తయారు చేయాల్సిన అవసరం ఉంది. అప్పుడు మాత్రమే సమాజం కోరుకుం టున్న బాధ్యతాయుతమైన, సుశిక్షిత, ప్రతిభా వంతమైన అభ్యర్థులు బోధకులుగా మారే అవ కాశం ఉంటుంది. కనుక ఇలాంటి అప్రజాస్వామిక, సహజ న్యాయ సూత్రాలకు వ్యతిరేకంగా ఉన్న మూడు దశల స్క్రీనింగ్ విధానాన్ని, ఇతర అభ్యంతరాలను పరిగణలోకి తీసుకుని, మెరిట్ ఆధారంగా స్క్రూటినీ విధానాలను రూపొందిం చాలి. జీవో నెంబర్ 21ని వెనక్కి తీసుకోవాలి. తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకానికి ప్రాతిపదికను తయారు చేయాలి.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన ఈటెల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు బేషరత్తుగా వెనక్కి తీసుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు**




తొలిఅడుగు, హుజురాబాద్, మే 17 : ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పై మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకొని బేషరతుగా క్షమాపణ చెప్పాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు డిమాండ్ చేశారు జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో శనివారం రోజున ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాదులో వర్షాకాలం లో హైదరాబాద్ నగరం అంతా జలాశయం అవుతుంది అక్రమ దారులు నాలాలపై అక్రమ ఇండ్ల నిర్మాణాలు చేసుకోవడం వలన చాలామంది ప్రజలు వర్షాకాలంలో వర్షాలు పడుతుంటే వాటరు నాలలపై నుండి పోవడం వలన నాలాలు అని తెలవకుండా అటుగా వెళ్ళిన ప్రజలు చాలామంది నాలల్లో పడి మృత్యువాత పడ్డారు హైదరాబాద్ ప్రజలు పడుతున్న ఇబ్బందిని దృష్టిలో పెట్టుకొని హైడ్రా సంస్థను ఏర్పాటు చేసి అక్రమంగా నిర్మాణాలు చేసుకున్న ఇండ్లను తొలగించే ప్రక్రియను ప్రారంభించినారు దాన్ని జీర్ణించుకోక ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ఎక్కడ పేరు వస్తదనో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ రెండు పర్యాయాలు శాసనసభ్యులుగా రెండు పర్యాయాలు మంత్రిగా పనిచేసినప్పటికీ ఎనుముల రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అని చూడకుంట కూడా ఆయన స్థాయిని తగ్గించే విధంగా మాట్లాడడం తగదు ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం మడిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పుల సాంబశివరెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మ్యాకమల్ల అశోక్ కాయిత లింగారెడ్డి బండి కుమారస్వామి పల్లకొండ సదానందం యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజారెడ్డి మడిపెల్లి గ్రామ శాఖ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పెళ్లిరోజు వేడుకలు



తొలిఅడుగు, హుజురాబాద్, మే 17 : మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో జమ్మికుంట మండలం మడిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సంధ్యారాణిల పెళ్లిరోజు వేడుకలు మడిపల్లి గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పల సాంబశివరెడ్డి ఆధ్వర్యంలో శనివారం రోజున ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అంబాల రాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శాసనమండలి సభ్యులు మహేష్ కుమార్ గౌడ్ కార్యకర్త నుండి మొదలైన తన రాజకీయ ప్రస్థానం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా శాసనమండలి సభ్యునిగా కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతుందని ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ ఏఐసిసి పెద్దలు గొప్పగా అవకాశాన్ని కల్పించారు వారు పార్టీ కోసం పనిచేసినందుకు వారు రానున్న రోజుల్లో మరెన్నో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగ్గేటి సదానందం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులుమ్యాకమల్ల అశోక్ కాయిత లింగారెడ్డి బండి కుమారస్వామి పల్లకొండ సదానందం యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు రామిడి సూర్యతేజారెడ్డి యువజన కాంగ్రెస్ మడిపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షుడు ల్యాదల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా జమ్మికుంట పంచముఖ హనుమాన్ శోభాయాత్ర

తొలిఅడుగు, హుజురాబాద్, మే 17 :జమ్మికుంట పట్టణంలోని మారుతి నగర్ లోని పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం నుండి హనుమాన్ గురు స్వాములు మరియు ఆలయ కమిటీ సభ్యులు ఆలయ అర్చకుల ఆధ్వర్యంలో శనివారం రోజున హనుమాన్ శోభయాత్ర నిర్వహిఇంచి జమ్మికుంట పట్టణంలోని పురవీధుల్లో కోలాటాలతో , ఒగ్గు కళాకారుల నృత్యాలు భారీ శ్రీరామ్ , హనుమాన్ ప్రతిమాలతో ఊరేగింపు నిర్వహించారు అధిక సంఖ్యలో భక్తులు , మహిళలు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ హనుమాన్ శోభాయాత్ర లో భక్తులు ఐలన్న ,గురు స్వాములు వెంకట్ రెడ్డి ,అఖిల్ వంశీ , మరియు నాగరాజు , సందీప్ , శివ బన్నీ , మహేష్ , సాయి, అజయ్ , పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హనుమంతుని ఆశీర్వాదాలు తీసుకున్నారు.







## జుట్టు సడెన్‌గా ఊడిపోతుందా?



తొలిఅడుగు, ఒంట్లో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి. ఇది జీవక్రియ, విష పదార్థాల తొలగింపు, హార్మోన్ల నియంత్రణ, పోషకాల శోషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయకపోతే అది శరీరంలోని వివిధ అవయవాలను ప్రభావితం చేస్తుంది. వాటిలో ఒకటి జుట్టు. మన శరీరంలో అత్యంత ముఖ్యమైన అవయవాలలో కాలేయం ఒకటి. ఇది జీవక్రియ, విష పదార్థాల తొలగింపు, హార్మోన్ల నియంత్రణ, పోషకాల శోషణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. కాలేయం సరిగ్గా పనిచేయకపోతే అది శరీరంలోని వివిధ అవయవాలను ప్రభావితం చేస్తుంది. వాటిలో ఒకటి జుట్టు. కాలేయం ఆహారం నుంచి అవసరమైన విటమిన్లు, ఖనిజాలను.. ముఖ్యంగా ఇనుము, విటమిన్ బి కాంప్లెక్స్, విటమిన్ డిలను గ్రహించడంలో సహాయపడుతుంది. కాలేయం దెబ్బతిన్నప్పుడు, ఈ పోషకాలను గ్రహించడంలో సమస్య ఏర్పడుతుంది. ఫలితంగా జుట్టు బలహీనంగా మారి రాలిపోతుంది. కొత్త జుట్టు పెరగడం కూడా ఆగిపోతుంది. కాలేయం మన శరీరంలోని హార్మోన్లను విచ్ఛిన్నం చేయడంలో సహాయపడుతుంది. కాలేయం సరిగ్గా పనిచేయకపోవడం వల్ల హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. ముఖ్యంగా టెస్టోస్టెరాన్, ఈస్ట్రోజెన్ స్థాయిలు దెబ్బతింటాయి. ఫలితంగా జుట్టు సన్నగా మారుతుంది. జుట్టు వేగంగా రాలడం ప్రారంభమవుతుంది. శరీరంలో విషపదార్థాలు పేరుకుపోతాయి – కాలేయం శరీరం నుండి హానికరమైన విషపదార్థాలను లేదా విష పదార్థాలను తొలగిస్తుంది. కాలేయం దెబ్బతిన్నప్పుడు, ఈ టాక్సిన్స్ పేరుకుపోయి రక్త కాలుష్యానికి కారణమవుతాయి, ఇది చర్మం మరియు జుట్టును నేరుగా ప్రభావితం చేస్తుంది. జుట్టు గరుకుగా, నిస్తేజంగా మారుతుంది మరియు తలపై వివిధ సమస్యలు తలెత్తుతాయి. కాలేయం దెబ్బతిన్నట్లయితే, రక్తం ఉత్పత్తి కూడా దెబ్బతింటుంది. రక్తంలో ఆక్సిజన్ రవాణా తగ్గినప్పుడు, తగినంత పోషకాలు, ఆక్సిజన్ జుట్టు మూలాలకు చేరవు. దీనివల్ల జుట్టు బలహీనంగా మారి విరిగిపోతుంది. కామెర్లకు జుట్టు రాలడం మధ్య సంబంధం ఏమిటంటే.. లివర్ సిర్రోసిస్ లేదా హెపటైటిస్ వంటి వ్యాధులు కామెర్లకు కారణమవుతాయి. దీనివల్ల చర్మం, కళ్ళు పసుపు రంగులోకి మారుతాయి. ఈ స్థితిలో శరీరం తీవ్రమైన బలహీనతను, ప్రోటీన్ లోపాన్ని ఎదుర్కొంటుంది. ఇది కూడా జుట్టు రాలడానికి ఒక కారణం.

# పీకాక్ పేరెంటింగ్ అంటే ఏంటి..




తొలిఅడుగు, పీకాక్ పేరెంటింగ్ అనేది ఒక విశిష్టమైన పేరెంటింగ్ శైలి. ఇది తల్లిదండ్రులు తమ స్వంత గుర్తింపు ఆత్మగౌరవాన్ని పెంచడానికి పిల్లలను ఉపయోగించే పద్ధతిని సూచిస్తుంది. పీకాక్ పేరెంటింగ్ లక్షణాలు, పిల్లలపై దాని ప్రభావం దాని ప్రతికూలతలను తగ్గించే మార్గాలను ఇక్కడ తెలుసుకోవచ్చు. పీకాక్ పేరెంటింగ్ అనేది నార్సిసిస్టిక్ (స్వీయ-కేంద్రీకృత) పేరెంటింగ్ శైలిని సూచిస్తుంది, ఇక్కడ తల్లిదండ్రులు తమ స్వంత గుర్తింపు, విజయం లేదా ఆత్మగౌరవం కోసం పిల్లలను ఉపయోగిస్తారు. వారు తమ పిల్లలను తమ వ్యక్తిగత విజయాలను ప్రదర్శించే సాధనంగా చూస్తారు, తరచూ పిల్లల వ్యక్తిగత అవసరాలు లేదా భావోద్వేగాలను నిర్లక్ష్యం చేస్తారు. ఈ రకమైన పీకాక్ పేరెంటింగ్ పిల్లల ఆత్మవిశ్వాసం మరియు భావోద్వేగ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. పిల్లలు తమ తల్లిదండ్రుల అంచనాలను అందుకోవడానికి నిరంతరం ఒత్తిడిని ఎదుర్కొంటారు, దీనివల్ల వారిలో ఆందోళన, తక్కువ ఆత్మగౌరవం లేదా గుర్తింపు సమస్యలు తలెత్తవచ్చు. పీకాక్ పేరెంటింగ్‌లో తల్లిదండ్రులు తమ పిల్లల విజయాలను అతిగా ప్రచారం చేయడం, వారి వైఫల్యాలను తీవ్రంగా విమర్శించడం లేదా వారి స్వంత ఇమేజ్‌ను పెంపొందించడానికి పిల్లలను ఉపయోగించడం వంటివి ఉంటాయి. వారు తమ పిల్లల భావోద్వేగ అవసరాలపై శ్రద్ధ చూపకపోవచ్చు వారిని తమ సామాజిక హోదాకు చిహ్నంగా చూడవచ్చు. పీకాక్ పేరెంటింగ్‌లో పాల్గొనే తల్లిదండ్రులు తరచూ సరైన భావోద్వేగ సరిహద్దులను ఏర్పరచరు. వారు పిల్లల వ్యక్తిగత స్థలం లేదా గోప్యతను గౌరవించకపోవచ్చు, దీనివల్ల పిల్లలు స్వతంత్ర గుర్తింపును అభివృద్ధి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొంటారు. పీకాక్ పేరెంటింగ్‌లో పెరిగిన పిల్లలు పెద్దయ్యాక సంబంధాలలో సమస్యలు, తక్కువ ఆత్మవిశ్వాసం లేదా ఇతరుల అంచనాలపై ఆధారపడే ధోరణిని ఎదుర్కొనవచ్చు. వారు తమ స్వంత విలువను గుర్తించడంలో ఇబ్బందులు పడవచ్చు మరియు ఎల్లప్పుడూ ఆమోదం కోసం ఆరాటపడవచ్చు. తల్లిదండ్రులు తమ పిల్లల భావోద్వేగ అవసరాలపై శ్రద్ధ చూపడం, వారి వ్యక్తిత్వాన్ని గౌరవించడం ఆరోగ్యకరమైన సరిహద్దులను ఏర్పరచడం ద్వారా పీకాక్ పేరెంటింగ్ ప్రతికూల ప్రభావాలను తగ్గించవచ్చు. పిల్లల స్వాతంత్ర్యాన్ని ప్రోత్సహించడం మరియు వారి విజయాలను ఆరోగ్యకరంగా జరుపుకోవడం చాలా ముఖ్యం.

# స్ట్రీట్ ఫుడ్ లొట్టలేసుకుంటూ తింటున్నారా?

తొలిఅడుగు, రోడ్డు పక్కన ఉన్న స్టాళ్లలో లభించే బజ్జీలు, స్నాక్స్ బలే రుచిగా ఉంటాయి. ఇక సువాసనలైతే ముక్కుపుటాలను అదరగొడతాయి. దీంతో ఎంత నిగ్రహంగా ఉన్నా మనకే తెలియకుండ అడుగులు అటుగా పడిపోతుంటాయి. అయితే రోడ్డుపక్కన దొరికే ఈ చిరుతిళ్లు తరచుగా తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా అదే స్థాయిలో వస్తాయన్న సంగతి చాలా మందికి తెలియదు. రోడ్డు పక్కన ఉన్న స్టాళ్లలో లభించే బజ్జీలు, స్నాక్స్ చాలా రుచికరంగా ఉంటాయి. అందువల్ల వీటిని తరచుగా తినే వారి సంఖ్య పెరుగుతోంది. కానీ వీటిని తీసుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు కూడా అదే స్థాయిలో వస్తాయి. ఎందుకంటే ఈ ఆహార పదార్థాలను తయారు చేయడానికి ఉపయోగించే పదార్థాలు, వంట పద్ధతులు ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయి. కాబట్టి బజ్జీ, బోండా వంటి ఇతర వీధి ఆహార విక్రేతలు తయారు చేసిన ఆహారాలు తినడం వల్ల కలిగే సమస్యలు ఏమిటో? రోడ్డు పక్కన ఉన్న దుకాణాలు శుభ్రత పాటించడంలో ఎప్పుడూ విఫలం అవుతుంటాయి. వాళ్ళు వాడే నీళ్లు, వంట పాత్రలు ఎలా ఉంటాయో వాళ్ళకే తెలియదు. వారి చేతులు శుభ్రంగా ఉంటాయను కోవడం ఒట్టి ముర?త్వమే. అందుకే వీరు తాయరు చేసే బ్యాక్టీరియా, వైరస్‌లు ఆహారంతో కలిసిపోతాయి. ఇలాంటి కలుషిత ఆహారాన్ని తిన్న తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి వంటి సమస్యలకు దారితీస్తాయి. కొన్ని సందర్భాల్లో హెపటైటిస్ ఎ, సాల్మొనెల్లా వంటి తీవ్రమైన ఇన్ఫెక్షన్లు కూడా సంభవిస్తుంటాయి. ఆహారాన్ని వేయించడానికి ఉపయోగించే నూనె నాణ్యత కూడా ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఎందుకంటే నూనెను పదే పదే వేడి చేయడం వల్ల గుండె సంబంధిత సమస్యలు వస్తాయి. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను కూడా పెంచుతుంది. అదనంగా, తక్కువ నాణ్యత గల లేదా కల్తీ నూనెను ఉపయోగించడం వల్ల జీర్ణ సమస్యలు, కాలేయ ఒత్తిడికి కారణమవుతుంది.

# ఒత్తిడితో చిత్తవుతున్నారా..



తొలిఅడుగు, ప్రస్తుతం ప్రతి ఒక్కరూ ఎదుర్కొనే ఆరోగ్య సమస్య అధిక రక్తపోటు. ఇది సాధారణమైన సమస్య అయినా ప్రమాదకరమైన ఆరోగ్య సమస్య. కనుక ప్రజలకు ఈ ఆరోగ్య సమస్య గురించి అవగాహన కల్పించేందుకు మే 17న అధిక రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ దినోత్సవం ద్వారా ప్రజలకు ఈ సమస్య గురించి అవగాహన కల్పిస్తారు. అయితే మానసిక సమస్యలను నివారించి ఒత్తిడి తగ్గించేందుకు యోగా బెస్ట్ మెడిసిన్. అధిక రక్తపోటును హై బీపీ అని కూడా అంటారు. అధిక రక్తపోటు అనేది శరీర ధమనులను ప్రభావితం చేసే ఒక సాధారణ పరిస్థితి. దీనిని హైపర్‌టెన్షన్ అని కూడా అంటారు. ప్రతి సంవత్సరం మే 17న అధిక రక్తపోటు దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఒత్తిడి రక్తపోటును పెంచుతుంది అయితే అది నేరుగా రక్తపోటుకు కారణం కాదు. ఒత్తిడి సమయంలో, శరీరం అడ్రినలిన్, కార్టిసాల్ వంటి హార్మోన్లను విడుదల చేస్తుంది. ఇది గుండె వేగంగా కొట్టుకోవడానికి, రక్త నాళాలు కుంచించుకుపోవడానికి కారణమవుతుంది. దీనివల్ల తాత్కాలికంగా రక్తపోటు పెరుగుతుంది. అయితే కొన్ని యోగా ఆసనాలను క్రమం తప్పకుండా సాధన చేయడం వల్ల ఒత్తిడిని తగ్గించడంలో చాలా ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ఆసనాలు శరీరానికి విశ్రాంతినిస్తాయి. మానసికంగా ప్రశాంతతని ఇస్తాయి. ఒత్తిడి నుంచి ఆందోళన నుంచి ఉపశమనం కలిగిస్తాయి.  ఈ ఆసనం మనసుకు ప్రశాంతతను ఇస్తుంది. మానసిక ఒత్తిడిని తగ్గిస్తుంది. ఇది వీపు, భుజం , మెడ ఉద్రిక్తతను కూడా తగ్గిస్తుంది. బాలసన ఆసనం ఒత్తిడిని తగ్గించడంలో, శరీరమంతా రక్త ప్రసరణను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. శవాసనం శరీరానికి, మనసుకు పూర్తి విశ్రాంతిని ఇస్తుంది. ఒత్తిడి, ఆందోళన , అలసట నుంచి ఉపశమనం ఇచ్చేందుకు ఇది అత్యంత ప్రభావవంతమైన ఆసనంగా పరిగణించబడుతుంది. శవాసన సాధన ఒత్తిడిని తగ్గించడంలో, రక్తపోటును నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటుంది. ఈ సేతుబంధాసనం హార్మోన్ల సమతుల్యతకు తోడ్పడుతుంది. మానసిక స్థితిని మెరుగుపరుస్తుంది. తలనొప్పిని తగ్గిస్తుంది. సేతుబంధాసన సాధన అధిక రక్తపోటు, ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. ఈ ఆసనం వెనుక కండరాలను బలోపేతం చేస్తుంది. ఛాతీని తెరవడానికి సహాయపడుతుంది. ఇది ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక స్థితిని మెరుగుపరచడానికి సహాయపడుతుంది.

# కొత్త బైక్ కొనడానికి ఈ రోజుల్లో శుభప్రదం



తొలిఅడుగు, కొత్త బండి కొన్న తర్వాత పూజ చేయడం చాలా ముఖ్యమని హిందువులు నమ్ముతారు. ఆంజనేయస్వామి గుడిలో లేదా ఇతర దేవాలయాలలో ఈ పూజ చేయవచ్చు. పూజకు కావలసిన సామాగ్రిలో పసుపు, కుంకుమ, గంధం, సింధూరం, అగరబత్తులు, దూపం, కరివేపాకులు, కొబ్బరికాయ, అరిటపళ్ళు, నిమ్మకాయలు, పువ్వులు. నిమ్మకాయలను కట్టడం, కొబ్బరికాయతో దృష్టి తీయడం వంటివి పూజలో భాగం.  కొత్త బండి కొనుగోలు చేసిన తర్వాత, దానికి పూజ చేయడం ద్వారా ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చు. బైక్ ఎక్కువ కాలం రిపేర్ కాకుండా ఉంటుందని నమ్ముతారు. పూజను ఆంజనేయస్వామి గుడిలో, విఘ్నేశ్వరుడి గుడిలో లేదా ఇతర దేవాలయాలలో చేయవచ్చు. పూజకు కావలసిన సామాగ్రి పసుపు, కుంకుమ, గంధం, సింధూరం (ముఖ్యంగా ఆంజనేయస్వామి గుడిలో), అగరబత్తులు, దూపం, కరివేపాకులు లేదా కర్పూరం (మూడు నుండి ఐదు), కొబ్బరికాయ, అరిటపళ్ళు, నిమ్మకాయలు (ఐదు, వీటిలో మూడు బండికికట్టడానికి ఉపయోగిస్తారు), పువ్వులు లేదా పువ్వుల మాల. జై హనుమాన్ లేదు జై దుర్గ భవాని రక్ష కూడా కావాలి. గుమ్మడికాయను కూడా దిష్టి తీయడానికి ఉపయోగించవచ్చు. ముందుగా బైక్?పై ఓంకారం లేదా స్వస్తిక్ గుర్తును చందనంతో వేయాలి. కుంకుమతో బొట్లు పెట్టాలి. పూల దండలను వాహనానికి అలంకరించాలి. తీసుకువెళ్ళిన సామాగ్రిని పళ్ళెంలో ఉంచాలి. పంతులుగారు మంత్రాలు చదివి, పసుపు, కుంకుమను వాహనంపై వేస్తారు. మూడు నిమ్మకాయలను బండికి కట్టాలి, మిగిలినవి చక్రాల కింద ఉంచాలి. కొబ్బరికాయపై కర్పూరం లేదా కరివేపాకులతో వెలిగించి, బైక్? చుట్టూ తిప్పి, దిష్టి తీయాలి. అక్షింతలు, పువ్వులు వేసి దండం పెట్టడంతో పూజ పూర్తవుతుంది. పూజ తర్వాత, ఇతర దేవాలయాలకు వెళ్ళవచ్చు. బైక్ కొనుగోలు చేసే రోజు చాల ముఖ్యం. సోమవారం, బుధవారం, గురువారాలు శుభప్రదమని చెబుతారు. మంగళవారం, ముఖ్యంగా ఆరుద్ర నక్షత్రం ఉన్న మంగళవారం రోజు బండి కొనుగోలు చేయకూడదు. దీనికి శుభ నక్షత్రాలు విదియ, తదియ, పంచమి, సప్తమి, దశమి, ఏకాదశి, త్రయోదశి.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## జోరు తగ్గించిన రష్మిక మందన్న..



తొలిఅడుగు, ఒక్క ఫ్లాప్‌తోనే రష్మిక మందన్న జోరుకు బ్రేకులు పడిపోయాయా..? బాలీవుడ్ సంగతి పక్కనబెడితే.. మిగిలిన ఇండస్ట్రీలలో కూడా ఎందుకు రష్మిక జోరు చూపించట్లేదు..? ఎప్పుడో ఒప్పుకున్న సినిమాలు మినహాయిస్తే.. ఈ మధ్య కాలంలో కొత్త ప్రాజెక్ట్స్ ఎందుకు సైన్ చేయట్లేదు..? అసలు రష్మిక మందన్న ప్లాన్ ఏంటి..? సినిమాలకు కావాలనే బ్రేక్ ఇస్తున్నారా..? యానిమల్, పుష్ప 2, ఛావా లాంటి సినిమాల్లో అటు పర్ఫార్మెన్స్.. ఇటు రొమాంటిక్ క్యారెక్టర్స్ చేస్తూ వరస విజయాలు అందుకున్నారు రష్మిక మందన్న. ఈ మూడు సినిమాలతో అమ్మడు బాక్సాఫీస్ క్వీన్ అయిపోయారు. ఈమె అడుగు పెట్టిన సినిమా బ్లాక్‌బస్టర్ అని ఫిక్సైపోయారు మేకర్స్ కూడా. ఇలాంటి సమయంలో విడుదలైన సికిందర్ అంచనాలన్నీ తారుమారు చేసింది. సల్మాన్ హీరోగా మురుగదాస్ తెరకెక్కించిన సికిందర్ సినిమా మొదటి రోజు నుంచే డల్‌గా మొదలైంది. ఓపెనింగ్స్ కూడా ఏమంత గొప్పగా రాలేదు.. ఫైనల్ రన్ కూడా అతికష్టం మీద 100 కోట్లు నెట్ దాటింది. ఇక రష్మిక పాత్ర విషయానికి వస్తే.. అరగంటకు అటూ ఇటూగా ఉండే పాత్రతో సరిపెట్టేసారు మురుగదాస్. లేదనకుండా 2 పాటల్లో కనిపించారు ఈ బ్యూటీ. సికిందర్‌లో రష్మిక మందన్న పాత్ర అంత ఎఫెక్టివ్‌గా అనిపించలేదనేది ఆమె ఫ్యాన్స్ చెప్తున్న మాట. రష్మిక లక్‌తో అయినా భాయ్‌కు హిట్ వస్తుందేమో అనుకుంటే.. భాయ్ బ్యాడ్ లక్ వచ్చి రష్మికకు అంటుకుంది. దాంతో ఈ బ్యూటీకి చాలా కాలం తర్వాత ఫ్లాప్ తప్పలేదు. ఈ ఎఫెక్ట్ ఆమె కెరీర్‌పై కనిపిస్తుందిప్పుడు. పైగా కావాలనే కొన్నాళ్లు బ్రేక్ తీసుకుంటున్నారు ఈ బ్యూటీ. సికిందర్ తర్వాత రష్మిక జోరుకు కాస్త బ్రేకులు అయితే పడ్డాయి. ప్రస్తుతం ఆయుష్మాన్ ఖురానాతో తమా సినిమా చేస్తున్నారు ఈ బ్యూటీ. ఇది మినహా మరే సినిమాకు సైన్ చేయలేదు ఈ బ్యూటీ. అలాగే తెలుగులో ఎప్పుడో ఓకే చేసిన గాళ్‌ఫ్రెండ్, రెయిన్ బో సినిమాలతోనే సరిపెట్టుకున్నారు. ఈమె తీరు చూస్తుంటే కొన్నాళ్లు సినిమాలకు బ్రేక్ ఇచ్చేలా కనిపిస్తున్నారు.

# భయపడుతూ.. నవిస్తూ..






తొలిఅడుగు,

భయపడటం చాలామందికి ఇష్టం. అందుకే భయపెట్టడం ఓ వ్యాపారమైంది. డబ్బిచ్చి మరీ భయాన్ని కొనుక్కునేవాళ్లు భూమ్మీద కోకొల్లలు. కొందరు క్రియేటివ్ జీనియస్‌లు జనాన్ని భయపెట్టడంలో రకరకాల మార్గాలను అన్వేషిస్తుంటారు. వాస్తవ ప్రపంచంలో జల్లెడ పట్టి వెతికినా కనిపించని ఆత్మలకు రూపాన్ని ఇచ్చేసి.. వాటిని ప్రేతాత్మలుగా మార్చేసి.. వాటితో విచిత్రమైన విన్యాసాలు చేయించేసి ఆడియన్స్‌ని భయపెట్టేస్తుంటారు. మాయా ప్రపంచంలో విహరించడంలో.. అడ్వెంచర్లను ఎక్స్‌పీరియన్స్ చేయడంలో ఆనందాన్ని వెతుక్కునే ప్రేక్షకదేవుళ్లు ఈ తరహా సినిమాలను తెగ ఆరాధించేస్తుంటారు%ొ% పనిలో పనిగా ఆదరించేస్తుంటారు. ఈ హారర్‌కు ఎక్కువ మోతాదులో కామెడీని యాడ్ చేస్తున్నారు. దీంతో ప్రేక్షకులు భయపడుతూనే పడిపడి నవ్వుతున్నారు.

ఇక రామ్‌గోపాల్‌వర్మ ఆగమనంతో భారత్‌లో హారర్ సినిమాల శకం మొదలైంది. ఆయన తీసిన తొలి హారర్ సినిమా 'రాత్రి' పెద్దగా ఆడకపోయినా.. ఈ జానర్ సినిమాలకు ట్రెండ్ సెట్టర్ అయింది. రెండున్నర గంటలపాటు దెయ్యాన్ని చూపించకుండా కేవలం కెమెరాతోనే భయపెట్టాడు వర్మ. క్లయిమాక్స్‌లో దెయ్యాన్ని చూపిస్తాడు. నిజంగా టెర్రర్ పుట్టిస్తుందా సీన్. తెలుగులో రామ్‌గోపాల్‌వర్మ తీసిన మరో హారర్ సినిమా 'దెయ్యం'. సినిమా బావుంటుంది. అయితే.. పతాక సన్నివేశాల విషయంలోనే వర్మ విమర్శలు ఎదుర్కోవాల్సి వచ్చింది. బాలీవుడ్‌లో ఆయన తీసిన 'భూత్' సినిమా బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఏదేమైనా.. హారర్ సినిమాల ద్వారా హాలీవుడ్ టేకింగ్‌ని రామ్‌గోపాల్‌వర్మ భారతీయ సినిమాకు పరిచయం చేశాడు. భయపెట్టే సినిమాల్లో 'ఈవిల్ డెడ్' ఓ మాస్టర్ పీస్. 1981 నుంచి 2023 వరకూ ఈ ఫ్రాంచైజీలో అయిదు సినిమాలొచ్చాయి. త్వరలో ఆరో సినిమా కూడా రాబోతున్నది. 'ఈవిల్ డెడ్'కి పూర్వం కూడా హాలీవుడ్‌లో భయపెట్టే సినిమాలు చాలానే వచ్చాయి. కాకపోతే.. 'ఈవిల్ డెడ్' మాత్రం ఓ ట్రెండ్ సెట్టర్. ఇక మనదేశం విషయానికొస్తే.. ఈ తరహా సినిమాలకు కేరాఫ్ అడ్రస్ రామ్సే బ్రదర్స్. హారర్ సినిమాలు తీయడంలో వీళ్లు మాస్టర్లు. వీరి దర్శకత్వంలో దర్వాజా, ఔర్ కౌన్, పురానామందిర్, దహ్‌శత్, విరానా, పురానీ హవేలీ, బంద్ దర్వాజా.. ఇలా చాలా హారర్ సినిమాలే వచ్చాయి. అవి తెలుగులో కూడా బాగా ఆడాయి. 70ల్లో కన్నడంలో అనంతనాగ్ హీరోగా వచ్చిన 'నా నిన్న బిడలారె' సినిమా.. తెలుగులో 'గాయత్రి' పేరుతో రిలీజై ఇక్కడి ప్రేక్షకుల కంటికి కునుకు లేకుండా చేసింది. ఈ సినిమా ప్రేరణగా తర్వాత చాలా హారర్ సినిమాలొచ్చాయి. హీరో ఒక అమ్మాయిని ప్రేమించడం. ఆ అమ్మాయి కొందరి వల్ల మోసపోయి ప్రాణాలు కోల్పోవడం. ప్రేమించిన అమ్మాయి కనిపించకపోవడంతో హీరో మరో స్త్రీని పెళ్లాడటం. దాంతో కోరిక తీరకుండా ప్రాణాలు పోగొట్టుకున్న ఆ అమ్మాయి భూతంగా మారడం. తన చావుకు కారణమైన వారిపై పగ తీర్చుకోవడం.. ప్రేమించిన ప్రియుడి ఫ్యామిలీని ఇబ్బంది పెట్టడం.. దాదాపుగా ఇదే కథాంశంతో ఓ 20 సినిమాలు వచ్చి ఉంటాయి. వీటన్నిటికీ 'గాయత్రి' సినిమానే ప్రేరణ. ఈ చిత్రం తర్వాత ఆ స్థాయి విజయాన్ని సాధించిన హారర్ సినిమా అంటే 'కాళరాత్రి'నే చెప్పుకోవాలి. మలయాళంలో రూపొందిన ఈ సినిమా తెలుగులో కూడా చాలా పెద్ద హిట్. 80ల్లో హారర్ సినిమాలకు తెలుగునాట కూడా మంచి గిరాకీ ఉండేది.

## అగ్గిపుల్ల అని ఆటపట్టించారు



తొలిఅడుగు, సినిమాల్లో కన్నా.. సోషల్ మీడియాలోనే ఎక్కువగా కనిపిస్తుంది బాలీవుడ్ బ్యూటీ అనన్య పాండే. నెపోటిజం.. కాస్మెటిక్ సర్జరీ.. బాడీ షేమింగ్.. ఇలా నిత్యం ఏదో ఒక టాపిక్‌తో వార్తల్లో నిలుస్తూనే ఉంటుంది. తాజాగా, కెరీర్ తొలినాళ్లలో చాలామంది హీరోయిన్లలానే తానుకూడా బాడీ షేమింగ్‌ను ఎదుర్కొన్నాననీ చెప్పుకొచ్చింది. ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ.. "నేను చాలా చిన్న వయసులోనే ఇండస్ట్రీకి వచ్చాను. ఆ 18 %-% 19 ఏళ్ల వయసులో నేను చాలా సన్నగా ఉండేదాన్ని. దాంతో ఇండస్ట్రీలో చాలామంది నా శరీరంపై కామెంట్స్ చేశారు. అగ్గిపుల్లలా ఉన్నానంటూ ఆటపట్టించారు. 'నీ కాళ్లు కోడికాళ్లలా ఉన్నాయి. నీ శరీరం కూడా సరైన ఆకారంలో లేదు' అంటూ కామెంట్స్ చేశారు. ఇప్పుడేమో నా శరీరం సహజంగానే మారుతుంటే.. 'ప్లాస్టిక్ సర్జరీ చేయించుకుంది' అంటున్నారు. ఆడవాళ్లు ఎలా ఉన్నా.. ఇలాంటి విమర్శలు కామన్. కాబట్టి, పట్టించుకోకుండా మన పని మనం చేసుకుంటూ పోతేనే.. విజయం సాధిస్తాం!" అంటూ చెప్పుకొచ్చింది అనన్య. ఇక మగవాళ్లపై బాడీ షేమింగ్ విమర్శలు చాలా తక్కువగా ఉంటాయనీ, ఒకటో రెండో వచ్చినా.. వారిని అంతగా ఇబ్బంది పెట్టరనీ అంటున్నది. అదే, మహిళా నటులపై తరచుగా విమర్శలు గుప్పిస్తూనే ఉంటారనీ, వారిని ఎదగనీయకుండా అడ్డుకుంటారనీ ఆవేదన వ్యక్తం చేసింది. బాలీవుడ్ నటుడు చుంకీ పాండే కూతురిగా ఇండస్ట్రీలోకి వచ్చింది అనన్య. 2019లో వచ్చిన 'స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ 2' చిత్రం ద్వారా బాలీవుడ్ బాట పట్టింది. తొలి సినిమాలోనే తనదైన నటనతో అలరించింది.

## మె అద్భుతమైన అమ్మ!



తొలిఅడుగు, తన కూతురు అతియా శెట్టిని.. 'ఓ అద్భుతమైన అమ్మ!'గా వర్ణిస్తున్నాడు బాలీవుడ్ వెటరన్ స్టార్ సునీల్ శెట్టి. ప్రసవ సమయంలో సి-సెక్షన్‌కు బదులుగా నార్మల్ డెలివరీని ఎంచుకున్న తన బిడ్డను చూస్తే ఎంతో గర్వంగా ఉన్నదని అంటున్నాడు. సునీల్ శెట్టి కుమార్తె అతియా శెట్టి ఈ ఏడాది మార్చిలో పండంటి బిడ్డకు జన్మనిచ్చింది. అయితే, ప్రసవం కోసం అతియా 'నార్మల్ డెలివరీ' జరగాలని నిర్ణయం తీసుకున్నది. ఈ విషయంపై సునీల్ శెట్టి తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. అతియాపై ప్రశంసలు కురిపించాడు. "ఇప్పుడు చాలామంది సిజేరియన్ ద్వారానే పిల్లల్ని కంటున్నారు.

## బెంగళూరులో షో టైమ్..

తొలిఅడుగు, వారం రోజులకుపైగా వాయిదా పడిన ఐపీఎల్ 18వ సీజన్ లీగ్ మ్యాచ్‌లు నేటితో పునః ప్రారంభం కానున్నాయి. హిటర్ల బ్యాటింగ్ మెరుపులు.. బౌలర్ల వికెట్ సంబురాలను చూడలేకపోయిన అభిమానులు ఇక పండుగ చేసుకోనున్నారు. ప్లే ఆఫ్స్ రేసు ఆసక్తికరంగా మారిన వేళ శనివారం బెంగళూరులో ఐపీఎల్ షో టైమ్‌కు కౌంట్‌డౌన్ మొదలైంది. చిన్నస్వామి స్టేడియంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(%=జఠి%)ను కోల్‌కతా నైట్ రైడర్స్ ఢీ కొడుతోంది. ఈ మ్యాచ్‌తో మళ్లీ ఐపీఎల్ సందడి మొదలవుతుండడంతో భారీగా ఫ్యాన్స్ మైదానానికి తరలి రానున్నారు. షెడ్యూల్ ప్రకారమే రాత్రి 7 గంటలకు టాస్.. 7:30గంటలకు మ్యాచ్ ప్రారంభం కానుంది. అయితే.. వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ చెబుతోంది. దాంతో, ప్లే ఆఫ్స్ బెర్తును నిర్ణయించే కీలక జరుగుతుందా? లేదా? అని అందరిలో ఉత్కంఠ నెలకొంది. 18వ ఎడిషన్ ఆరంభంలో వరుసగా చిన్నస్వామిలో మూడుకు మూడు మ్యాచుల్లో ఓడింది ఆర్సీబీ. గుజరాత్ టైటాన్స్, ఢిల్లీ క్యాపిటల్స్, పంజాబ్ కింగ్స్ చేతిలో పరాజయం పాలైంది. అయితే. ఏప్రిల్ 24న రాజస్థాన్ రాయల్స్‌కు షాకిచ్చిన రజత్ పాటిదార్ బృందం సొంత ఇలాకాలో తొలి విజయం నమోదు చేసింది.

# శ్రీజకు నిరాశ
## టీటీ ప్రపంచ చాంపియన్‌షిప్



తొలిఅడుగు, దోహా: ప్రతిష్టాత్మక టేబుల్ టెన్నిస్(టీటీ) ప్రపంచ చాంపియన్‌షిప్‌లో భారత నంబర్‌వన్ ప్యాడ్లర్ ఆకుల శ్రీజకు నిరాశ ఎదురైంది. శనివారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి పోరులో శ్రీజ 11-9, 8-11, 6-11, 5-11, 2-11తో సుతాసిని సావెట్ట(థాయ్‌లాండ్) చేతిలో ఓటమిపాలైంది. ఆసక్తికరంగా సాగిన పోరులో తొలి గేమ్‌ను కైవసం చేసుకున్న శ్రీజ%ొ%అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పాయింట్లు ఇచ్చుకుని వరుస గేమ్‌లు కోల్పోయి 33 నిమిషాల్లోనే తన పోరాటాన్ని ముగించింది. ఇదిలా ఉంటే మహిళల డబుల్స్‌లో భారత ద్వయం ఐహిక, సుతీర్థ ముఖర్జీ 4-11, 11-9, 10-12, 11-9, 11-7తో టర్కీ జోడీ ఓజె యిల్మాజ్, ఎకె హరాక్‌పై గెలిచి ముందంజ వేసింది. మరో పోరులో దియా చితాలె, యశస్విని జంట 9-11, 11-2, 11-9, 11-8తో ఉజ్బెకిస్థాన్ ద్వయం మార్గీవా, ఎర్మకెవాపై గెలిచి రెండో రౌండ్‌లోకి ప్రవేశించింది. పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో మానవ్ థక్కర్, మానుశ్ షా ద్వయం 11-7, 11-8, 11-6తో స్లోవేకియా జంట డెనీ కుజోల్, పీటర్ హ్రిబర్‌పై గెలిచి శుభారంభం చేసింది.

## భారత్ %శ% బంగ్లా

SAFF UNDER-19

తొలిఅడుగు,: శాఫ్ అండర్-19 చాంపియన్‌షిప్‌లో ఫైనల్ పోరుకు రంగం సిద్ధమైంది. ఆదివారం ఆతిథ్య భారత్, బంగ్లాదేశ్ టైటిల్ ఫైట్‌లో తలపడనున్నాయి. టోర్నీలో అపజయమెరుగని యువ భారత్ గ్రూపు దశలో శ్రీలంకపై 8-0తో, నేపాల్‌పై 4-0తో, సెమీస్‌లో మాల్దీవులపై 3-0తో గెలిచి మంచి జోరుమీదుంది. మరోవైపు బంగ్లా కూడా దూకుడు మీద కనిపిస్తున్నది. మాల్దీవులతో మ్యాచ్ డ్రా చేసుకున్న బంగ్లా..భూటాన్‌పై 3-0తో, నేపాల్ 2-1తో గెలిచింది. ఆదివారం ఫైనల్ మ్యాచ్ గెలిస్తే భారత్ ఖాతాలో 10వ శాఫ్ టైటిల్ చేరుతుంది. ఇప్పటి వరకు నాలుగు సార్లు శాఫ్ వేర్వేరు వయసు విభాగాల ఫైనల్లో బంగ్లాతో తలపడిన భారత్ అన్నింటిలో విజయం సాధించడం విశేషం.

# సూపర్‌బెట్ చాంప్ ప్రజ్ఞానంద




బుచారెస్ట్ తొలిఅడుగు,: భారత యువ గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద..సూపర్‌బెట్ క్లాసిక్ టోర్నీలో విజేతగా నిలిచాడు. గ్రాండ్ చెస్ టూర్‌లో భాగంగా జరిగిన టోర్నీలో ప్రజ్ఞానంద తొలిసారి టైటిల్ దక్కించుకున్నాడు. ఆఖరి వరకు హోరాహోరీగా సాగిన టోర్నీలో ఈ చెన్నై చిన్నోడు టైబ్రేక్ ద్వారా టైటిల్‌ను ఒడిసిపట్టుకున్నాడు. ప్రజ్ఞానంద, అలీరెజాఫిరౌజా, మాక్సిమ్ వాచిర్ లాగ్రేవ్‌తో కలిసి సంయుక్తంగా 5.5 పాయింట్లతో సమంగా నిలిచారు. దీంతో విజేతను నిర్ణయించేందుకు జరిగిన టైబ్రేక్‌లో ప్రజ్ఞానంద..ఫిరౌజాతో గేమ్‌ను డ్రా చేసుకోగా, వాచిర్ లాగ్రేవ్‌తో ఫిరౌజా డ్రా చేసుకున్నాడు. ఆఖరి గేమ్‌లో వాచిర్‌ను ఓడించడం ద్వారా ప్రజ్ఞానంద విజేతగా నిలిచి 66 లక్షల ప్రైజ్‌మనీని సొంతం చేసుకున్నాడు.

## బెంగళూరులో భారీ వర్షం..
## ఆర్సీబీ, కోల్‌కతా మ్యాచ్ టాస్ ఆలస్యం..!



తొలిఅడుగు, ఐపీఎల్ 18వ సీజన్ పునరుద్ధరణలో తొలి మ్యాచ్‌కోసం చిన్నస్వామి స్టేడియానికి పోటెత్తిన అభిమానులకు షాకింగ్ న్యూస్. వాతావరణ శాఖ హెచ్చరించినట్టే.. మ్యాచ్‌కు వరుణుడు అంతరాయం కలిగిస్తున్నాడు. టాస్ సమయానికి ముందే బెంగళూరులో వర్షం మొదలైంది. అది కాస్త భారీ వానగా మారింది. దాంతో, 7 గంటలకు వేయాల్సిన టాస్‌ను వాయిదా వేశారు. చినుకులు తగ్గిన తర్వాత.. సిబ్బంది ఔట్ ఫీల్డ్‌ను సిద్ధం చేశాక మ్యాచ్ మొదలయ్యే అవకాశముంది. గత రెండు రోజులుగా బెంగళూరులో వాతావరణం మేఘావృతమై ఉంటోంది. మ్యాచ్ రోజైన శనివారం కూడా వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ చెప్పింది. అయితే.. పదిరోజుల బ్రేక్ తర్వాత మ్యాచ్ చూసేందుకు ఫ్యాన్స్ భారీగా తరలివచ్చారు. కానీ, తీరా టాస్ వేయడానికి ముందే వర్షం అందుకుంది. ఒకవేళ మ్యాచ్ సాధ్యం కాకుంటే ప్లే ఆఫ్స్ రేసుకు ఒక్క విజయం దూరంలో ఉన్న ఆర్సీబీకి నిరాశ తప్పదు. ఈ ఎడిషన్‌లో అదరగొడుతున్న బెంగళూరు జట్టు ప్రస్తుతం 16 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. ఒకవేళ శనివారం కోల్‌కతాతో మ్యాచ్ రద్దయితే.. ఇరుజట్లకు ఒక్కో పాయింట్ వస్తుంది. అప్పుడు ఆర్సీబీ 17 పాయింట్లతో ప్లే ఆఫ్స్ రేసులోనే ఉంటుంది. అయితే.. మే 23న సన్‌రైజర్స్ హైదరాబాద్, మే 27న లక్నో సూపర్ జెయింట్స్‌పై కచ్చితంగా గెలిచి తీరాలి. వీటిలో ఒక్కటి ఓడినా 19 పాయింట్లతో రేసులో నిలుస్తుంది. కానీ, పంజాబ్, ఢిల్లీ, ముంబై.. ఫలితాలపై ఆర్సీబీ అవకాశాలు ఆధారపడి ఉంటాయి

## చరిత్రకు అడుగు దూరంలో కోహ్లీ..
## డాషింగ్ ఓపెనర్ రికార్డు గల్లంతు..!






తొలిఅడుగు, ఐపీఎల్ 18వ సీజన్‌లో చెలరేగిపోతున్న విరాట్ కోహ్లీ చరిత్రకు అడుగుదూరంలో నిలిచాడు. ఈ ఎడిషన్‌లో ఇప్పటికే 7 హాఫ్ సెంచరీతో గర్జించిన విరాట్.. మరో ఒక ఫిఫ్టీ సాధించాడంటే ఈ లీగ్‌లో 'ఆల్‌టైమ్ రికార్డు' బద్దలు కొడుతాడు. ప్రస్తుతం కోహ్లీ ఖాతాలో 62 అర్ధ శతకాలు ఉన్నాయి. భీకర ఫామ్‌లో ఉన్న ఈ రన్ మెషీన్ మరొకసారి బ్యాటు ఝుళిపించి యాభైకి చేరువైతే%ొ% డేవిడ్ వార్నర్ ను అధిగమిస్తాడు. ఐపీఎల్‌లో నిలకడగా రాణిస్తున్న ఆటగాళ్లలో కోహ్లీ ముందు వరుసలో ఉంటాడు. 2016లో నాలుగు సెంచరీలో రికార్డులు నెలకొల్పిన విరాట్.. ప్రస్తుతం అర్ధ శతకాలతోనూ ప్రకంపనలు సృష్టిస్తున్నాడు. ప్రస్తుతం అతడు 62 ఫిఫ్టీలతో డేవిడ్ వార్నర్‌తో సమానంగా ఉన్నాడు. ఆసీస్ ఓపెనర్ ఐపీఎల్‌కు దూరం కావడంతో అతడి రికార్డును బ్రేక్ చేసే సువర్ణావకాశం కోహ్లీకి రానుంది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో కోల్‌కతాపై కింగ్ కోహ్లీ ఈ రికార్డ్ బ్రేక్ చేయాలని యావత్ ఆర్సీబీ ఫ్యాన్స్ ఆశిస్తున్నారు.